# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి: 15 సంచిక: 1 జనవరి 2026 వెల: రూ. 5/-




మీడియా డైరీ 2026 ఆవిష్కరించిన సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



బంగ్లాదేశ్‌లో తూటాలకు బలైన జర్నలిస్టు రాణా ప్రతాప్



విజయవాడలో జనవరి 13న జరిగిన రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సమావేశ దృశ్యం




విజయవాడ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల దృశ్యం



**జి.ఆంజనేయులు**
రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు




**గంట్ల శ్రీనుబాబు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
విశాఖపట్నం జిల్లా



**గొట్టిపాటి నాగేశ్వరరావు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
ప్రకాశం జిల్లా



**బి.గోరంట్లప్ప**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కర్నూలు జిల్లా



**కె.ఎస్.శంకరరావు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
ఏలూరు జిల్లా



**కె.వేణుగోపాల్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
శ్రీకాకుళం జిల్లా



**కె.సాంబశివరావు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
ఎన్.టి.ఆర్.జిల్లా




**పట్నాల సాయికుమార్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
గుంటూరు జిల్లా



**కె.రమేష్ నాయుడు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
విజయనగరం జిల్లా



**షఫీవుల్లా**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
అనంతపురం జిల్లా



**ఎం.ఎన్.లక్ష్మణ్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కాకినాడ జిల్లా




**గుండ రామకృష్ణ**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
పశ్చిమ గోదావరి జిల్లా



**ఎస్.గంగాధర్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
చిత్తూరు జిల్లా



**టి.వాణి**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
తిరుపతి జిల్లా



**డి.ఎస్.పట్నాయక్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
మన్యం పార్వతీపురం జిల్లా



**సిహెచ్.భువనేశ్వర్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
నెల్లూరు జిల్లా



**కొడాలి శ్రీను**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కృష్ణా జిల్లా



**ఎం.శ్రీనివాసులు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
నంద్యాల జిల్లా



**పి.జాకీర్ హుస్సేన్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
అన్నమయ్య జిల్లా



**బి.కొండలరావు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
అనకాపల్లి జిల్లా



**ఎస్.కె.ఖాసింవలీ**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
ఎఎస్ఆర్ జిల్లా



**టి.చిన్నశ్రీను**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
పల్నాడు జిల్లా



**వై.సంతోష్‌రెడ్డి**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
సత్యసాయి జిల్లా




**పల్లా సూర్యప్రకాశరావు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కోనసీమ జిల్లా



**కె.కమలాకర్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
బాపట్ల జిల్లా



**ఎస్.నూర్‌బాషా**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కడప జిల్లా



**బెజ్జంగి శ్రీనివాస్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
తూర్పుగోదావరి జిల్లా



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో సమావేశం నిర్వహించినప్పటి దృశ్యం

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 15 జనవరి 2026 సంచిక: 1**


## లోపలి పేజీల్లో...


ఫెడరేషన్ మీడియాడైరీ ఆవిష్కరణ ......... 4
ఎన్‌టివీ జర్నలిస్టుల అరెస్టు ............ 5
కర్నాటకలో వెటరన్ జర్నలిస్టులకు ................ 6
విశాఖపట్నంలో ఫెడరేషన్ సభ్యత్వ ........................ 7
పాపరాజీ కన్నా హీనమైన అబద్ధ కథనాల జర్నలిజం ............ 8
బంగ్లాదేశ్‌లో జర్నలిస్టు హత్య .......................... 10
వృత్తికి వన్నెతెచ్చే వారికి అండగా ఉంటాం ....................... 11
అక్రిడిటేషన్ కమిటీల ఏర్పాటు .................... 12
జర్నలిజానికి అపరిమిత స్వేచ్ఛ ఉందా? ---------------- 13
లేబర్ కోడ్స్ నోటిపై చేసిన కేంద్రం ................ 15
లక్ష్మణరావు కృషి ఎనలేనిది ....... 17
రామచంద్రమూర్తికి గజ్జల మల్లారెడ్డి పురస్కారం ...... 18



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య** **ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

**డిజైనర్:**



**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P.

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9347921291
RNI No. APMUL/2009/37690


# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా కార్మికులు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చట్టాల్లో జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలూ ఉన్నాయి. మన ఉనికిని లేకుండా చేసే ప్రయత్నంపై సమరం సాగించాల్సిందే. పోరాడి సాధించుకున్న హక్కులు కాలగర్భంలో కలిసిపోతున్నాయి. జర్నలిస్టు వృత్తి, ఉద్యోగ భద్రత రెండూ ప్రమాదంలోనే ఉన్నాయి. జర్నలిజాన్ని కార్పొరేట్ సంస్థలు మీడియాగా మార్చాయి. వ్యాపారం చేశాయి. లాభాలు మాత్రమే చూసుకోవాలనే కొత్త నీతిని అలవాటు చేశాయి. ఫలితంగా ఎన్నడూలేని పెనుమార్పులను మీడియాలో చూస్తున్నాం. ప్రజాసమస్యలను ప్రతిబింబించడం, ప్రజాభిప్రాయానికి పట్టం కట్టడం మానేశాం. లాభాలను లెక్కించుకునే యాజమాన్యాలు చెప్పిన వారికి అడుగులకు మడుగు లొత్తుతున్నాం. సమాజహితం కోరాల్సిన వాళ్ళం ఆ ఊసెత్తడం మానేశాం. ప్రింట్, బ్రాడ్‌కాస్ట్ మీడియాలో మనమిస్తున్న వార్తలతోనే వ్యవస్థ నడుస్తున్నదనే భ్రమాభరిత స్థితిలోకి వెళ్ళిపోతున్నాం. మనం కేవలం సమాచారాన్ని సమాజానికి అందజేసే వార్తాహరులం మాత్రమే. వాటి ప్రభావం సమాజంపై ఎలా ఉంటుందనేది పరిస్థితుల ప్రభావంతో పాటు అనేక ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుందనే నిజాన్ని మర్చిపోయాం. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల రద్దులో జర్నలిస్టుల చట్టాలను కూడా కలిపి పోరాటానికి సంసిద్ధం చేసింది. జస్టిస్ గురుభక్ష్ మజీజియా సిఫారసుల అమలు కేసు సుప్రీంకోర్టులో విచారణలో ఉన్న సమయంలో యాజమాన్యాలు వేజ్‌బోర్డులనే కాదు, చట్టాలనే రద్దు చేయమని కోరాయి. సుప్రీంకోర్టు చాలా లోతుగా పరిశీలించి జర్నలిజం విలక్షణమైన, ప్రత్యేకమైన వృత్తి అని నిర్ధారించింది. పంచదార పరిశ్రమ, జనపనార పరిశ్రమలతో పోల్చాల్సింది కాదని స్పష్టం చేసింది. కేంద్రం ఈ వ్యాఖ్యలన్నింటినీ పెడచెవిన పెట్టి కార్పొరేట్ల కోర్కెలు తీర్చడం మాత్రమే లక్ష్యంగా పెట్టుకుని జర్నలిస్టు వృత్తికున్న స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. జర్నలిస్టు చట్టాల రద్దు వల్ల కేవలం జర్నలిస్టుల హక్కులకు మాత్రమే భంగం కలగదు. మొత్తం సమాజంపై దాని ప్రభావం ఉంటుంది. ఈ పరిస్థితుల్లో జర్నలిస్టులు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలి. జర్నలిస్టులతో పాటు మీడియాలో భాగంగా కొనసాగుతున్న నాన్ జర్నలిస్టులను కూడా కలుపుకుని ముందుకు సాగాలి. మీడియాలోని మొత్తం కార్మికవర్గం ఒక్కటైతే మనశక్తి రెట్టింపవుతుంది. ఆ శక్తిని ప్రదర్శించి మన హక్కులను పరిరక్షించుకునేందుకు సమాయత్తం కావాలి. దేశంలోని మొత్తం కార్మికవర్గం ఒక్కతాటిపై నిలిచి సాగించే సమరంలో మనం కూడా భాగస్వాములం కావాలి. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెలో పాలు పంచుకుందాం. మన హక్కుల సాధనకు నడుం బిగిద్దాం.




# ఫెడరేషన్ మీడియా డైరీ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రూపొందించిన మీడియా డైరీ 2026 ని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. డైరీ ఆవిష్కరణలో మంత్రితో పాటుగా సమాచార శాఖ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, ఎపిబిజెఎ కన్వీనర్ వీసం శ్రీనివాస్, ఎన్.టి.ఆర్.జిల్లా ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాధన్, రాఘవేంద్ర శేఖర్, చిన్నపత్రికల సంఘం నాయకులు షేక్ హుస్సేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా కమిటీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలకు జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానకార్యదర్శి జిల్లా నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు రాబోయేకాలం మరింత గడ్డుకాలమని కష్టాలను ఎదుర్కొనేందుకు సంసిద్ధులం కావాల్సి ఉందన్నారు. చట్టబద్ధమైన రక్షణ ఉన్నవాళ్ళం ఎలాంటి రక్షణ లేని స్థితికి నెట్టిపోయామన్నారు. ఉన్న చట్టాలను కూడా రద్దు చేయడంతో జాతీయ కార్మిక సంఘాలతో కలిసి పోరాటం చేయక తప్పని పరిస్థితి నెలకొన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానక్యాదర్శి జి.ఆంజనేయులుతో పాటుగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, ఫెడరేషన్ నాయకులు వలీ, ఎపిబిజెఎ ఎన్టీఆర్ జిల్లా నాయకులు అలీమ్, మైలవరం నియోజకవర్గం నుంచి ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హాజరై విజయవంతం చేశారు.



# ఎన్‌టివీ జర్నలిస్టుల అరెస్టు

తెలంగాణలో ఒక మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిని లక్ష్యంగా చేసుకొని ప్రసారమైన వార్తా కథనంపై ఎన్‌టివికి చెందిన ముగ్గురు జర్నలిస్టులను హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎన్‌టివి ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్ తో పాటు ఇద్దరు రిపోర్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిపి సజ్జనార్ నేతృత్వంలో సీట్ విచారణ చేపట్టింది. ఈ సంఘటనపై జర్నలిస్టు సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. ఎడిటర్స్ గిల్డ్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి లేఖ రాసింది.

**జర్నలిస్టుల అరెస్టు అనైతికం**

ఎన్టీవీలో ప్రసారమైనకథనంపై జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణచారి, సుధీర్‌లను తెలంగాణ పోలీసులు అరెస్టు చేయడాన్ని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఎపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోషియేషన్‌లు తీవ్రంగా ఖండించాయి. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నేరుగా జర్నలిస్టులను అరెస్టు చేయడం అనైతికం. ప్రసారం చేసిన కథనంపై ఎన్టీవీ యాజమాన్యం క్షమాపణ చెప్పిన తర్వాత కూడ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదు. జర్నలిస్టుల ఇళ్ళకు వెళ్ళి ఎలాంటి పద్దతి పాటించకుండా, నోటీసులు ఇవ్వకుండానే అరెస్టులు చేయడాన్ని ఎన్.ఎ.జె సెక్రటరీ జనరల్ ఎన్ .కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, ఎపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు ఎపిబిజెఎ కన్వీనర్లు వి.శ్రీనివాసరావు, కె.మునిరాజులు తీవ్రంగా ఖండించారు. వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే వార్తాకథనాలు రాకుండా మీడియా సంస్థలు బాధ్యత వహించాలని కోరారు.

---

## ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా

తేదీ: జనవరి 18, 2026

శ్రీ రేవంత్ రెడ్డి గారు
గౌరవ ముఖ్యమంత్రి
తెలంగాణ ప్రభుత్వం

**విషయం: జర్నలిస్టుల అరెస్టులపై ఎడిటర్స్ గిల్డ్ ఆందోళన వ్యక్తం చేస్తోంది**

**గౌరవనీయ ముఖ్యమంత్రి గారికి,**

మీకు తెలిసినదే, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా మీడియా వృత్తిపరుల స్వతంత్ర అగ్ర సంస్థ. ఇది పత్రికా స్వేచ్ఛను కాపాడడం, జర్నలిజంలో అత్యున్నత నైతిక ప్రమాణాలను ప్రోత్సహించడం అనే బాధ్యతను నిర్వహిస్తోంది.

ఫేక్ న్యూస్ ప్రచారం చేశారనే ఆరోపణలతో తెలుగు న్యూస్ ఛానల్‌కు చెందిన ఇద్దరు జర్నలిస్టులను హడావుడిగా అరెస్ట్ చేసిన విధానాన్ని గిల్డ్ తీవ్రంగా ఖండిస్తోంది.

ఆ న్యూస్ ఛానల్‌లో ప్రసారమైన ఒక గాసిప్ కార్యక్రమంలో, ఒక మహిళా అధికారిణి ఒక మంత్రితో సన్నిహిత సంబంధం కారణంగా బదిలీ అయ్యారని పేర్కొన్నారు. అయితే ఆ రిపోర్టులో ఎలాంటి పేర్లు ప్రస్తావించలేదు. దీనిపై తెలంగాణ ఐఎఎస్ మరియు ఐపిఎస్ అధికారుల సంఘం సమావేశమై ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. వెంటనే జర్నలిస్టులు మరియు ఎడిటర్లపై క్రిమినల్ డిఫమేషన్ కేసు నమోదు చేయబడింది. అర్ధరాత్రి దాడుల్లో జర్నలిస్టులను అరెస్ట్ చేసి, కోర్టు బెయిల్ మంజూరు చేసే వరకు లాకప్‌లో ఉంచారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, అపకీర్తి జరిగిందని భావించిన గుర్తుతెలియని మహిళా అధికారిణి కాకుండా, తెలంగాణ ఐఎఎస్ అధికారుల సంఘం కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

ఈ సంఘటనలో మీడియా వేదికలను అపకీర్తి కోసం ఉపయోగించడాన్ని గిల్డ్ ఖండిస్తూనే ఉంది. అయితే, ఛానల్ మరియు దాని జర్నలిస్టులపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు అనవసరమైన తొందర చూపించారని గిల్డ్ అభిప్రాయపడుతోంది. అర్ధరాత్రి అరెస్టులు మరియు దాడులు, బెయిలబుల్ నేరాల విషయంలో అనవసరమైనవిగా ఉన్నాయి. అరెస్టుల వంటి బలవంతపు చర్యలకు ముందుగా, పోలీసులు న్యాయ ప్రక్రియను అనుసరించి, సమగ్ర దర్యాప్తు జరపాల్సింది. ఇలాంటి అధికారం దుర్వినియోగం స్వతంత్ర మీడియాపై భయాందోళన ప్రభావాన్ని కలిగిస్తుంది.

తెలంగాణలో మీడియా స్వేచ్ఛగా, ఎలాంటి అడ్డంకులు లేకుండా పనిచేసేలా చూడాలని గిల్డ్ మిమ్మల్ని కోరుతోంది. అలాగే మీడియాతో వ్యవహరించేటప్పుడు న్యాయ ప్రక్రియను పాటించాలని, సంయమనం వహించాలని మీ అధికారులను మీరు ఆదేశించాలని అభ్యర్థిస్తోంది.

భవదీయులు,

| | | |
|---|---|---|
| సంజయ్ కపూర్ | రాఘవన్ శ్రీనివాసన్ | టెరెసా రెహ్మాన్ |
| ప్రెసిడెంట్ | జనరల్ సెక్రటరీ | కోశాధికారి |

# కర్ణాటకలో వెటరన్ జర్నలిస్టులకు చికిత్సపై రాయితీ

సమాజాన్ని సరిదిద్దడానికి, మార్గనిర్దేశం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన జర్నలిస్టులకు ప్రత్యేక ప్రయోజనాలను అందించడానికి ప్రభుత్వం చొరవ తీసుకుంది. 60 ఏళ్లు పైబడిన అన్ని జర్నలిస్టులు వైద్య విద్య శాఖ పరిధిలోని అన్ని ఆసుపత్రులలో వైద్య చికిత్సపై 75 శాతం రాయితీని పొందుతారు. వారు నామమాత్రపు రుసుము మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వైద్య విద్య, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి, రాయచూర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ ఆర్. పాటిల్ అన్నారు.

వైద్య విద్య శాఖ, జయదేవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్డియోవాస్కులర్ సైన్సెస్ అండ్ రీసెర్చ్, సీనియర్ జర్నలిస్ట్స్ ఫోరం బెంగుళూరులో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులను పంపిణీ చేసిన తర్వాత ఆయన మాట్లాడారు.

## యశస్విని పెన్షన్ ప్రయోజనాలు సరళీకృతం

ముఖ్యమంత్రితో సంప్రదించి, మిగిలిన 25 శాతం చికిత్స ఖర్చులపై రాయితీ మంజూరు చేయడంపై రాబోయే రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

"జర్నలిస్టులు మన ప్రభుత్వ బాధ్యత. పదవీ విరమణ చేసిన సీనియర్ జర్నలిస్టులు గౌరవప్రదమైన జీవితాన్ని గడవగలరని నిర్ధారించుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని ఆయన అన్నారు.

తమ వృత్తి ద్వారా సమాజానికి గణనీయమైన కృషి చేసి పదవీ విరమణ చేసిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఈ పెన్షన్ పథకం నియమాలు, విధానాలను సరళీకృతం చేయడానికి చర్యలు తీసుకుంటామని డాక్టర్ పాటిల్ తెలిపారు.

అధికారులతో చర్చించిన తర్వాత, యశస్విని ఆరోగ్య పథకం ప్రయోజనాలను సీనియర్ జర్నలిస్టులకు కూడా విస్తరించాలని నిర్ణయం తీసుకుంటామని మంత్రి అన్నారు.

"రాజ్యాంగంలోని నాల్గవ స్తంభమైన మీడియా ప్రతినిధులకు మంచి ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం ప్రాథమిక లక్ష్యం. ఈ దిశలో జయదేవ ఇన్స్టిట్యూట్ ద్వారా సీనియర్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు జారీ అవుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.

జయనగర్ ఎమ్మెల్యే సి.కె. రామమూర్తి, జయదేవ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ బి. దినేష్, సీనియర్ జర్నలిస్ట్స్ ఫోరం అధ్యక్షుడు ఆర్.పి. సాంబసదాశివరెడ్డి, సీనియర్ అధికారులు, ఎం.ఎ. పొన్నప్ప, వెంకటేష్ ప్రసాద్, ఇతరులు పాల్గొన్నారు.

# దూరదర్శన్‌లో జిల్లా స్ట్రింగర్ల ఎంపానెల్‌మెంట్‌కు నోటిఫికేషన్

### డీడీ న్యూస్ స్ట్రింగర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తా విభాగం, విజయవాడ 2026 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం వార్తల సేకరణ నిమిత్తం జిల్లా ప్రతినిధులు (స్ట్రింగర్లు) ఎంపానెల్‌మెంట్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. అనుభవం కలిగిన వార్తా సేకరణ నిపుణుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ వార్త విభాగం, డీడీకే విజయవాడ హెడ్ ఆఫ్ న్యూస్ షఫీ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఎంపానెల్‌మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో వార్తలు, ప్రస్తుత వ్యవహారాలు, క్రీడలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి దూరదర్శన్ న్యూస్‌కు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తాము దరఖాస్తు చేస్తున్న జిల్లాలోనే నివసిస్తూ, అక్కడే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు 1,180 రూపాయలు ప్రాసెసింగ్ ఫీజుతో కూడిన దరఖాస్తులను దూరదర్శన్ కేంద్రం, విజయవాడలోని ప్రాంతీయ వార్తా విభాగానికి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఫిబ్రవరి 20, 2026 సాయంత్రం 5 గంటల వరకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం తదితర సమాచారం క్రింది నోటిఫికేషన్‌లో ప్రసార భారతి వెబ్ సైట్లో పొందుపరిచినట్లు వెల్లడించారు.

నోటిఫికేషన్ లింక్: https://prasarbharati.gov.in/wp-content/uploads/2026/01/Vijayawada-Stringers

# విశాఖలో ఫెడరేషన్ సభ్యత్వ రెన్యువల్ నమోదు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్‌ల సభ్యుల సభ్యత్వ నమోదు, రెన్యువల్ కార్యక్రమాన్ని జనవరి 28 నుంచి ప్రారంభించి వారం రోజుల పాటు కొనసాగిస్తున్నట్టు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ్. కార్యదర్శి జి శ్రీనివాసరావులు తెలిపారు. విశాఖపట్నంలోని అక్కయ్యపాలెం జంక్షన్‌లో ఒక ప్రైవేట్ హోటల్‌లో ఈ మేరకు కార్యవర్గ సభ్యులతో నూతనసభ్యత్వ రెన్యువల్‌కు సంబంధించిన అంశాలపై వీరు చర్చించారు.. అనంతరం వీరు మాట్లాడుతూ ఈనెల 28 నుంచి వారం రోజులు పాటు ఏపీ ఎన్జీవో హోంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున నూతన సభ్యత్వం, రెన్యువల్ కోసం జర్నలిస్టులు పాస్ పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డు తగిన వివరాలతో నేరుగా వచ్చి గుర్తింపు కార్డులు పొందాలని కోరారు. సభ్యుల పూర్తి చిరునామా ఇతర వివరాలు తీసుకున్న అనంతరం వారికి నూతన సభ్యత్వ కార్డు అలాగే వాహనానికి సంబంధించిన ఫెడరేషన్ యూనియన్ స్టిక్కర్ అందజేయడం జరుగుతుంది

### వారం రోజులు పాటు నిర్వహణ

అన్నారు. గత ఏడాది విశాఖ జిల్లా వరకు తమ యూనియన్ లో 600 మంది సభ్యత్వ నమోదు చేయించుకున్నట్లు వీరు చెప్పారు.. అనకాపల్లి, అల్లూరి జిల్లాలు కార్యవర్గాలు అక్కడ ప్రత్యేకంగా వేర్వేరుగా కార్యక్రమాలు ఏర్పాటు చేసి సభ్యత్వ రెన్యువల్ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామన్నారు. జర్నలిస్టుల పెండింగ్ సమస్యలపై త్వరలోనే ముఖ్యమంత్రి. ఉప ముఖ్యమంత్రి. మంత్రి నారా లోకేష్‌లను తమ రాష్ట్ర కార్యవర్గంతో కలిసి మరోసారి వినతి పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి రవికుమార్, ఏ సాంబశివరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు. కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, గాజువాక ప్రాంతం నుంచి పితాని ప్రసాదు, గొడవ రాంబాబు, రాజశేఖర్, కెవిఎస్ శర్మ, వక్కి వేణు ఇంకా మధురవాడ నుంచి బి.ఆనందరావు, భీమిలి నుంచి రంగధామం, పద్మనాభం గోపాలపట్నం తదితర ప్రాంత కార్యవర్గ ప్రతినిధులు బొబ్బర ప్రసాద్, కిషోర్, వేణు, కామన్న, కె.వి శర్మ, కృష్ణమూర్తి నాయుడు, గోపాల్, పిల్లా నగేష్ బాబు, రాజశేఖర్, వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వీరందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేక కానుకలు మిఠాయిలు గంటల శీను బాబు పి నారాయణ. జి శ్రీనివాసరావు తదితరులు చేతుల మీదుగా అందజేశారు.

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల మృతికి నివాళులు

ఇటీవల కాలంలో మృతి చెందిన ఆంధ్రప్రభ శ్రీకాకుళం డెస్క్ ఇన్చార్జి కిషోర్, పబ్లిక్ స్పీచ్ ఎడిటర్ నుంకరి రాజా, ఫెడరేషన్ వ్యవస్థాపకులలో ఒకరు టి.కె.లక్ష్మణరావు, సీనియర్ జర్నలిస్టు మధురవాడ సాంబశివరావు తండ్రి అద్దంకి వెంకటేశ్వరరావు, గోపాలపట్నం ప్రాంతానికి చెందిన టీవీ5 శేషు తండ్రి అంబటి విజయ రాజు మృతి చెందడం పట్ల ఫెడరేషన్ కార్యవర్గం రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించింది.



# పాపరాజి కన్నా హీనమైన అబద్ధ కథనాల 'జర్నలిజం'!

ఎన్ వేణుగోపాల్

లోకం గురించి వార్తలు రాసే జర్నలిజం తెలంగాణలో ఈ వారంలో తానే వార్త అయింది. ఒక మంత్రికీ, ఆ జిల్లాలో పని చేసిన మహిళా ఐఎఎస్ అధికారికీ మధ్య ప్రేమాయణం నడుస్తున్నదని ఒక కథనాన్ని ఒక ఛానల్ ప్రసారం చేసింది. ఇతర ఛానళ్లు, పత్రికలు, యూట్యూబ్ ఛానళ్లు కూడా అందుకున్నాయి. ఆ వార్తను ఆ మంత్రి ఖండించారు. ఐఎఎస్ అధికారుల సంఘం కూడా ఖండించడం మాత్రమే కాక, పోలీసు ఫిర్యాదు కూడా ఇచ్చింది. ప్రభుత్వం ఈ ఫిర్యాదునూ, నారాయణపేట్ జిల్లాలో ఒక వాట్సప్ గ్రూప్ మీద వచ్చిన ఫిర్యాదునూ కలిపి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేసింది. ఆ ఛానల్ క్షమాపణ ప్రకటించింది. ఇది రాస్తున్న సమయానికి ముగ్గురు జర్నలిస్టుల అరెస్టుతో సిట్ దర్యాప్తు మొదలయింది.

జర్నలిస్టులను అరెస్టు చేసినప్పుడు, విధి నిర్వహణలో భాగంగా జరిగిన భావ ప్రకటన మీద ప్రభుత్వం దాడి చేసినప్పుడు ఖండించడం సాధారణమైన ప్రజాస్వామిక సంప్రదాయం. ఇవాళ అరెస్టయిన ముగ్గురూ జర్నలిస్టులే, వారు నిర్వహించిన ఉద్యోగ బాధ్యతల వల్లనే ఇప్పుడు అరెస్టయ్యారు. ఏ జర్నలిస్టునైనా అరెస్టు చేయడం ఖండించదగినదే. వారిని వెంటనే విడుదల చేయాలి. వారు ఆ కథనం ప్రసారం చేయడానికి నిజంగా వెనుక ఉన్నది ఎవరో దర్యాప్తు చేసి, వారి మీద విచారణ జరపాలి.

ఆ ప్రజాస్వామిక ఆకాంక్ష ప్రకటిస్తూనే, వారు చేసిన పని జర్నలిజమేనా అని ప్రశ్నించక తప్పదు. అసలు "వారు చేసిన పని" అనడం కూడా సరి కాదేమో. ఇవాళ యజమానులు, యజమానుల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు వండించే వార్తలే తప్ప, అంటే యాజమాన్యం చేయించే పనులే తప్ప, జర్నలిస్టులు స్వయంగా చేసే పనులు సాధారణంగా ఉండడం లేదు. ఈ సందర్భంలో తెలంగాణలో జర్నలిజం గురించీ, వ్యక్తుల గోప్యతా హక్కులను భంగపరిచే హక్కు జర్నలిస్టులకు ఉందా అనే అంశం గురించీ చర్చ జరగవలసి ఉంది.

ఇప్పుడు దర్యాప్తు జరగబోతున్న కథనం పూర్తి అబద్ధమూ, కల్పనా కావచ్చు, లేదా ఇద్దరు వ్యక్తుల వ్యక్తిగత వ్యవహారం కావచ్చు. అది అబద్ధమైనా, ఎంతో కొంత నిజం ఉన్నా జర్నలిజానికి సంబంధం లేని వ్యక్తుల సొంత విషయం. దాన్ని బైటికి లాగడం వ్యక్తిత్వ హననం. ఒకవేళ వారి మధ్య నిజంగా సంబంధం ఉన్నా, సమాజానికి అది అనవసరం. దాన్ని వార్తా కథనంగా ప్రసారం చేయడం ఆ వార్తా సంస్థ నీచ సంస్కృతికి మాత్రమే నిదర్శనం. ఆ ఇద్దరు వ్యక్తులలో ఒకరు రాష్ట్ర మంత్రీ, మరొకరు ఉన్నతాధికారీ అయినప్పటికీ, వారి వ్యక్తిగత విషయాలు బజారుకు ఈడ్వవలసిన అవసరమేమీ లేదు. అలా ఈడ్వడం వాయరిజం (బాత్ రూమ్ తలుపు సందులోంచి లోపలికి తొంగిచూసే నీచమైన ప్రవృత్తి) కన్నా ఎక్కువ కాదు. ఇంత చౌకబారు, హీనమైన, దుర్మార్గమైన ప్రవృత్తిని జర్నలిజం అనడానికి కూడా మనస్కరించడం లేదు. నాలుగు దశాబ్దాలకు పైగా జర్నలిజంతో ఉన్న సంబంధం వల్ల ఈ కథనం జర్నలిజం అనాలంటే సిగ్గుగా, అవమానంగా ఉంది. కాని ఇవాళ దాదాపు అన్ని పత్రికల, ఛానళ్ల యాజమాన్యాలు అటువంటి దిగజారుడుతనాన్నే జర్నలిజంగా ఊరేగిస్తున్నాయి. ఆ దిగజారుడుతనానికి యాజమాన్యాల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు జత కలుస్తున్నాయి. ఎంతగా పాఠకులలో, వీక్షకులలో నీచ ప్రవృత్తులను రెచ్చగొడితే అంతగా ఆకర్షణీయత ఉంటుందని, ఆదరణ దొరుకుతుందని, అంటే అంతగా డబ్బులు వస్తాయని తెలుగు సినిమా నేర్పిన తప్పుడు పాఠాన్ని తెలుగు టెలివిజన్ అక్షరాలా పాటిస్తున్నది. తామరతంపరగా పుట్టుకొచ్చిన ఆన్ లైన్ పత్రికలూ, యూట్యూబ్ ఛానళ్లూ దాన్నే అనుసరిస్తున్నాయి. ఇది మొత్తంగా మన సామాజిక విలువల సమస్య.

ఆ కథనం ఒక ప్రఖ్యాత టీవీ ఛానల్‌లో, హైదరాబాద్ నడిబొడ్డున ఏటేటా కార్తీక మాసోత్సవాలు జరిపి, లక్షలాదిగా ప్రజలను ఆకర్షించి, భక్తి రసాన్ని డ్రైనేజి స్కీము లేకుండా పొంగి పొర్లించే ఛానల్‌లో, స్వయంగా ముఖ్యమంత్రితో సహా ఎందరెందరో అధికార, ప్రతిపక్ష నాయకులందరికీ అనుంగు మిత్రుడైన యజమాని నడిపించే ఛానల్‌లో వెలువడింది. సాధారణంగా యజమానులే తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం ఏ కథనాలు ప్రసారం చేయాలో, ఏవి చేయగూడదో నిర్దేశిస్తున్నారు గనుక, ఈ కథనంలో కూడా ఇప్పుడు అరెస్టయిన జర్నలిస్టుల పాత్ర కన్నా ఎక్కువ పాత్ర యజమానికి ఉండవచ్చు. కాని ఇప్పటికి యాజమాన్యం దగ్గరికి సిట్ దర్యాప్తు బృందం వెళ్లినట్టు వార్తలు కూడా లేవు. అసలు ఇంత పెద్ద, సంచలనాత్మక వార్త తన మంత్రివర్గ సహచరుడిని దెబ్బ తీయడానికి ముఖ్యమంత్రే స్వయంగా అందజేశాడనే ఊహాగానాలు కూడా ఉన్నాయి. అలా చూపుడు వేలు ఛానల్ యజమాని వైపూ, ముఖ్యమంత్రివైపూ ఉన్నప్పటికీ సిట్ ఆ విషయం అసలు దర్యాప్తే చేయకపోవచ్చు.

అసలు పత్రికలూ, ఛానళ్లూ అన్నీ కూడా రాజకీయ పక్షాల, రాజకీయ నాయకుల వ్యక్తిగత ఎజెండాలను తీర్చడానికి వార్తల సృష్టీ, ప్రచారమూ సాగిస్తున్న సాధారణ వాతావరణంలో ఒకానొక వార్త ఎక్కడి నుంచి ఎలా వచ్చింది అని దర్యాప్తు చేయడం గొంగట్లో తింటూ వెంటుకలు ఏరడం లాంటిదే. జరగనున్న మంత్రివర్గ విస్తరణలో కొందరిని తప్పించి, ఆ స్థానంలో మరి కొందరిని తీసుకోవడం కోసం, స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయమే తీసివెయ్య దలచుకున్న మంత్రుల మీద ఆరోపణలు పత్రికలకూ ఛానళ్లకూ పొక్కేలా

చేస్తున్నదని ఆరోపణలు కూడా వినబడుతున్నాయి. ఆ రకంగా కొందరు మంత్రుల మీద అపోహలు, వ్యతిరేకత ప్రచారం చేసి, వ్యక్తిత్వ హననం చేసి, ఆ కారణాలవల్లనే తొలగించానని చెప్పుకోవడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని ఆరోపణ ఉంది. నిజానికి మంత్రివర్గ విస్తరణ అనేది ఎప్పటికప్పుడు జరగవలసిందే, కొందరిని తప్పించి, కొందరు కొత్తవారిని తీసుకోవలసిందే. అది పాలకపార్టీ నాయకత్వం, ముఖ్యమంత్రి, తొలగించదలచుకున్న వారితో ప్రజాస్వామికంగా సంభాషణ జరిపి, ఒప్పించి చేయవచ్చు. కాని ప్రజాస్వామ్యం అనేదే, సంభాషణ అనేదే ఇక్కడ ఎంతమాత్రమూ దొరకని దినుసు అయినప్పుడు ఇటువంటి దొంగచాటు, దగాకోరు పద్ధతులే రాజ్యం ఏలుతాయి.

సరే, వాళ్ల రాజకీయ కుతంత్రాలు ఏవైనప్పటికీ, ఎద్దుల కొట్లాటలో లేగదూడల కాళ్లు విరిగినట్టు, అమాయకుల వ్యక్తిగత హననాలు జరిగిపోతున్నాయి. అబద్ధాలే వార్తలుగా చలామణీ అవుతున్నాయి. సంబంధం లేని వారిని అవమానానికీ అపారమైన వేదనకూ గురి చేస్తున్నాయి. సామాజిక విలువలే ధ్వంసమైపోతున్నాయి. కనుక ఇదేదో వారి సొంత వ్యవహారం అనీ, రాజకీయం అనీ ఊరుకుంటే లాభం లేదు. ఈ ఒక్క కథనమే కాదు, ఇటువంటి అనేక కథనాల వెనుక ఉన్న భావజాలం వల్ల బాధితులుగా మిగులుతున్న స్త్రీలు, అసహాయులు, పేదలు, దళితులు, ఆదివాసులు, మైనారిటీలు ఎందరో ఉన్నారు. రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం ఆయా వర్గాల వ్యక్తుల మీద ఏమైనా రాయవచ్చు, ఏదైనా ప్రసారం చేయవచ్చు, ఎంత బురద అయినా చల్లవచ్చు, ఎంతగా వ్యక్తిత్వ హననం అయినా చేయవచ్చు అనే ఒక సామాజిక విలువ విషపు తీగ మన మనసు నిండా అల్లుకుపోతున్నది. అదీ అసలు సమస్య.

ఒకప్పుడు సంపూర్ణమైన, నిస్సందేహమైన సాక్ష్యాధారాలు లేకుండా వార్తా కథనాలు రాయగూడదనీ, ఆ కథనంలో ఎవరి మీద ఆరోపణలున్నాయో వారి అభిప్రాయం కూడా కథనంలో భాగం చేయాలనీ, జర్నలిజానికి వస్తుగత తటస్థత ప్రాణప్రదమనీ విలువలు ఉండేవి. ఇప్పుడు వేగం పెరిగిపోయిన, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలే మిగిలిన ప్రసార మాధ్యమాలకు సాక్ష్యాలు అవసరం లేదు, ఆధారాలు అవసరం లేదు, ప్రభావిత వ్యక్తుల అభిప్రాయం అవసరం లేదు. ఉట్టి పుకారును కథనంగా మార్చవచ్చు. ఏమీలేని చోట, గోరంత కూడా లేనిచోట కొండంత కల్పన తయారు చేయవచ్చు. ఎంతో కొంత ఉన్నచోట, ఒక్క వాక్యం ఆధారాన్నే పదే పదే వందసార్లు చెప్పి, దానికి చెవులు బద్దలు గొట్టే బ్యాంగ్‌లు వేసి అదే నిజమని భ్రమ కల్పించవచ్చు. నిప్పు లేకుండా పొగ వస్తుందా అనే సామెతను దుర్వినియోగం చేస్తూ, మనమే నిప్పు కనిపెట్టవచ్చు, ఊరు కమ్మేసే పొగా సృష్టించవచ్చు. ఒకచోట నిరాధారంగా తయారు చేసిన వార్త వంద ఛానళ్లూ, యూట్యూబ్ ఛానళ్లూ తిరిగి తిరిగి వచ్చి, మొదట తయారు చేసినవారికే దిగ్భ్రాంతికరమైన ఆధారంగా మారవచ్చు.

'వ్యక్తుల ప్రైవేటు బతుకు వారి వారి సొంతం, పబ్లిగ్గా నిలబడితే ఏమైనా అంటాం' అని శ్రీశ్రీ అన్నాడు గాని, దాని అర్థం పబ్లిగ్గా నిలబడినవారి ప్రైవేటు బతుకులను బహిరంగం చేయమని కాదు. అవి వారి సొంతం అనే మాట ముందే ఉంది. ఆ మంత్రి నడిపే రాజకీయాలు, ఆయన మంత్రిత్వ శాఖలో జరిగిన, జరగని పనులు, విధానాలు, ఆ మహిళా అధికారి విధి నిర్వహణ మంచీ చెడూ -- ఇవీ జర్నలిజానికి అవసరమైన ప్రమేయాలు, పరిధులు. ఆ పరిధి దాటి దాన్ని జర్నలిజం అని బుకాయించడం తప్పనిసరిగా ఖండించవలసిందే. ఎందుకంటే ఆ పరిధి దాటడం ద్వారా, ఆ కథనం వ్యక్తిగత అంశాల్లోకి ప్రవేశించింది, వ్యక్తిగత గోప్యతా హక్కును భంగపరిచింది, ముఖ్యంగా మహిళల విషయంలోనైతే కొనసాగుతున్న సామాజిక విలువల వల్ల, పితృస్వామ్య, పురుషాధిక్య, స్త్రీ వ్యతిరేక భావజాలం వల్ల నైతికత చర్చలోకి వస్తుంది. ఏమీ లేని చోట గాసిప్ మొదలవుతుంది. చౌకబారు ఆరోపణలు మొదలవుతాయి. అది బాధితుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. వారి సామాజిక వ్యక్తిత్వం అవమానాల పాలవుతుంది. సమాజంలో ఉన్న ఈ స్థితి మిగిలినవారికన్నా జర్నలిస్టులకు ఎక్కువ తెలుసు గనుక మహిళల మీద, మొత్తంగా అణగారిన వర్గాల వారి మీద ఆరోపణల వార్తలు, కథనాలు తయారు చేసేటప్పుడు చాలా జాగరూకతతో ఉండాలి. అటువంటి జాగరూకత లేకపోవడం పాశ్చాత్య దేశాలలో ఎల్లో జర్నలిజంగా, పాపరాజిగా పేరు పడిన తప్పుడు ధోరణులతో సమానం అవుతుంది.

ప్రముఖ వ్యక్తుల అనుమతి లేకుండా, సుదూరం నుంచి టెలీ లెన్సుల సహాయంతో, వారి ఫొటోలు, వారు చూపదలచుకోని ఫొటోలు తీసి అమ్ముకోవడం అనే ఒకానొక స్వతంత్ర ఫొటోజర్నలిజం వృత్తిగా మొదలైన పాపరాజి, చివరికి ప్రిన్సెస్ డయానా, ఆమె సహచరుడు దోడి ఫాయెద్ లను వెంటాడి, వేటాడి, వారి కారు ప్రమాదానికి గురి అయ్యేలా చేసి, వారి ప్రాణాలు బలి తీసుకున్న వ్యవహారం మనకు తెలుసు. ఇప్పుడు సాంప్రదాయక పాపరాజి లేకుండా పోయింది గాని, ప్రధాన స్రవంతి అని చెప్పుకునే పత్రికలూ ఛానళ్లూ, కొత్తగా పుట్టుకొచ్చిన సామాజిక మాధ్యమాలూ పాపరాజి దుష్ట సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయి. ఇవాళ నిందితురాలి స్థానంలో ఉన్న ఛానల్ ఒక కొత్త పాపరాజి. దీనికి రాజకీయ ప్రయోజనాలు కూడా ఉన్నాయి గనుక పాపరాజి కన్నా హీనం.

కనుక దర్యాప్తు చేయవలసిందీ విచారించవలసిందీ ఒక ఛానల్‌నో, ఒక వాట్సప్ గ్రూపునో మాత్రమే కాదు, దిగజారుతున్న సామాజిక విలువలను. అందులో భాగమే స్త్రీల పట్ల చిన్నచూపు చూసే, అవమానించే, కేవలం లైంగిక వస్తువుగా, భోగ వస్తువుగా చూసే దృక్పథం. నటుడు శివాజీ అన్న దుర్మార్గమైన మాట మీద, అంతకు ముందునుంచే సామాజిక మాధ్యమాలలో మహిళలను అవమానిస్తున్న లెక్కలేనన్ని ట్రోల్స్ మీద, తెలుగు సినిమా రంగంలో మొత్తంగా కొనసాగుతున్న అవమానకరమైన సంస్కృతి మీద జరపవలసి ఉంది స్పెషల్ ఇన్వెస్టిగేషన్.

# బంగ్లాదేశ్‌లో జర్నలిస్టు హత్య



2026 ఫిబ్రవరి 12న జరగబోయే జాతీయ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ అశాంతితో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్‌లో జర్నలిస్ట్ రాణా ప్రతాప్ బైరాగి హత్యకు గురయ్యారు. యాదృచ్ఛికంగా, ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా హత్యకు గురైన మొదటి జర్నలిస్ట్ ఈయనే. ప్రపంచ మీడియా భద్రత, హక్కుల సంస్థ ప్రెస్ ఎంబ్లమ్ క్యాంపెయిన్ (పిఈసీ), 45 ఏళ్ల బైరాగిని కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించింది. నిందితులను గుర్తించి చట్ట ప్రకారం శిక్షించడానికి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేసింది.

స్థానిక మీడియా నివేదికల ప్రకారం, దక్షిణ బంగ్లాదేశ్‌లోని జెస్సోర్ ప్రాంతంలోని అరువా గ్రామానికి చెందిన బైరాగిని 2026 జనవరి 5న ముగ్గురు దుండగులు తలపై కాల్చి చంపారు. 'దైనిక్ బిడి ఖబర్' అనే బెంగాలీ వార్తాపత్రిక సంపాదకుడైన ఆయన, కొపాలియా బజార్‌లో గొంతు కోసి చంపబడిన స్థితిలో కనిపించారు. కేశబ్‌పూర్ ఉపజిల్లాకు చెందిన ఒక హిందూ పాఠశాల ఉపాధ్యాయుడి కుమారుడైన బైరాగి, కపాలియా మార్కెట్‌లో ఒక ఐస్ తయారీ కర్మాగారాన్ని కూడా నడుపుతున్నారు.

పిఈసీ అధ్యక్షుడు బ్లేజ్ లెంపెన్, మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఢాకాలోని తాత్కాలిక ప్రభుత్వ అధిపతి, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ ముహమ్మద్ యూనుస్‌ను కోరారు. పిఈసీ దక్షిణ, ఆగ్నేయాసియా ప్రతినిధి నవా ఠాకురియా మాట్లాడుతూ, ముస్లిం మెజారిటీ దేశమైన బంగ్లాదేశ్ ఇటీవల సామాజిక- రాజకీయ అశాంతి కారణంగా అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించిందని, 170 మిలియన్లకు పైగా జనాభా ఉన్న ఈ దేశంలో అనేక మత మైనారిటీ కుటుంబాలపై తీవ్రవాద శక్తులు దాడి చేశాయని తెలిపారు.

గత సంవత్సరం కూడా ఈ దక్షిణ ఆసియా దేశంలో అస్సాదుజ్జమాన్ తుహిన్ (దైనిక్ ప్రతిదిన్ కాగోజ్), బిభురంజన్ సర్కార్ (అజ్కెర్ పత్రిక), వాహెద్-ఉజ్-జమాన్ బులు (దైనిక్ అజ్కెర్ కాగోజ్), ఖందహార్ షా ఆలం (దైనిక్ మాతృజగత్), ఇమ్దాదుల్ హక్ మిలన్ (బర్తమాన్ సోమోయ్) అనే ఐదుగురు మీడియా నిపుణులు హత్యకు గురయ్యారు



# అన్నమయ్య జిల్లా కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు

మదనపల్లిలో ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) అన్నమయ్య జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జి.రమేష్ రాయల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్ హాజరయ్యారు. సమావేశంలో అన్నమయ్య జిల్లా ఫెడరేషన్, ఎపిబిజెఎలకు కన్వీనింగ్ కమిటీలను ఏర్పాటు చేయడమైనది. సభ్యత్వ నమోదు, నియోజకవర్గాల కమిటీలను ఏర్పాటుచేసుకోవడంతో పాటు జిల్లా మహాసభ జరపాలని సమావేశం తీర్మానించింది. ఎపిబిజెఎ జిల్లా కమిటీ ఏర్పాటుకు కృషి చేయాలని నిర్ణయించారు.

జిల్లా కన్వీనర్ జి..రమేష్ రాయల్ (టీవీ5) కో కన్వీనర్లుగా. మదనపల్లి:ఎన్. చంద్ర (ప్రజాశక్తి), మదనపల్లి:ఎన్. రవీంద్ర (కురుక్షేత్రం), పుంగనూరు:జి. గిరి శేఖర్ (ఆంధ్రజ్యోతి), పుంగనూరు: ఎల్. నాగరాజు (వార్త), పీలేరు:ఎం శ్రీనివాసులు నాయుడు (నేటి ఆయుధం), పీలేరు: బి. వెంకట్రమణ (నేటి మనదేశం), రాయచోటి:జి. శివప్రసాద్ (స్వతంత్రటీవీ), తంబళ్లపల్లి:సి. రామకృష్ణా రెడ్డి (హెచ్ఎంటీవీ) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్లుగా వి. రెడ్డి ప్రసాద్ (ఎన్టీవి) మదనపల్లి. ఎస్.రమేష్ రాజు (హెచ్ఎంటీవీ) లను ఎన్నుకున్నారు. ఫిబ్రవరి నెలలో జిల్లా మహాసభలు, ఎన్నికలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

# వృత్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులకు అండగా ఉంటాం

## ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానం

## పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జర్నలిజం గౌరవాన్ని నిలబెట్టి ఆ వృత్తికి వన్నెతెచ్చే జర్నలిస్టులందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్నివిధాలా అండదండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏ ఒక్కరి గౌరవాన్ని తగ్గించాలని గాని, చిన్నబుచ్చాలనిగాని తమ ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని స్పష్టం చేశారు.

జీవో 252 పై జనవరి 14 నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమావేశంలో జర్నలిస్ట సంఘాల ప్రతినిధులు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని వారు ప్రస్తావించిన అంశాలను విజ్ఞప్తులను పరిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని జీవో 252లో మార్పులు చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డులు తగ్గుతాయని జ?రుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. గతంలో ఉన్న సుమారు 23వేల అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య కంటే ఈ సారి ఇచ్చే కార్డుల సంఖ్య ఎక్కువ ఉంటుందని వెల్లడించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటివరుసలో ఉందని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలనే సదుద్దేశంతో శాస్త్రీయ పద్దతిలో అధ్యయనం చేయడం జరిగిందని పలుమార్లు సమావేశాలు నిర్వహించామని అంతేగాక దేశ వ్యాప్తంగా ఉన్ననియమ నిబంధనలను పరిశీలించడం జరిగిందని ఫలితంగా కొత్త కార్డుల మంజూరులో కొంత జాప్యం జరిగిందని అన్నారు.

మీడియా కార్డుకు, అక్రిడిటేషన్ కార్డుకు ఎలాంటి వ్యత్యాసం లేదని అక్రిడిటేషన్ కార్డుదారులకు ప్రభుత్వ పరంగా అందే ప్రతి ప్రయోజనం మీడియా కార్డుదారులకు కూడా అందుతాయని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని మరోమారు స్పష్టం చేశారు.

తాము అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో ఎటువంటి భేషజాలకు పోవడం లేదని కానీ ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గాను ప్రభుత్వ పరంగా సర్క్యులేషన్, ఇతర సంబంధిత వివరాలను ఖచ్చితంగా సేకరిస్తామని, ఛార్టెడ్ అకౌంటెంట్ సర్టిఫికేట్ల పరిశీలన కూడా చేస్తామని దీనివలన అసలైన పత్రికలు, పాత్రికేయులకు న్యాయం జరుగుతుందని అన్నారు.

రాష్ట్రంలో మండలానికో విలేకరి ప్రాతిపదికన గాక జనాభా వారీగా అక్రిడిటేషన్‌లు మంజూరు చేస్తే ఎలా ఉంటుందన్న విషయంలో కూడా ఆలోచిస్తామని, దీనిపై పాత్రికేయ సంఘాలు స్పందించాలని అన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఉర్దూ జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని క్రీడా, సాంస్కృతిక, క్రైమ్, కేబుల్ టీవీ తదితర విభాగాల పాత్రికేయులకు అక్రిడిటేషన్ సౌకర్యం తప్పక ఉంటుందని స్పష్టం చేశారు.మహిళా జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు అక్రిడిటేషన్ కార్డుల జారీలో ప్రత్యేక కోటా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

దేశంలోని తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే డిజిటల్ మీడియా కార్డులు మంజూరు చేశామని తెలియజేశారు. సమావేశంలో పలువురు పాత్రికేయ సంఘాల ప్రతినిధులు ఇండ్ల స్థలాలు, పెన్షన్, బస్‌పాసులు, పాత్రికేయులకు బీమా తదితర అంశాలను ప్రస్తావించగా మంత్రి పొంగులేటి సావధానంగా వారికి సమాధానమిచ్చారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తాం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల అంశంపై కొంతమంది ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై మంత్రి స్పందిస్తూ..తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల సలాల అంశాన్ని పరిష్కరించి జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి భూమిని అప్పగించడం జరిగిందన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఈ అంశాన్ని కొట్టివేయడంతో సమస్య మొదటికి వచ్చిందని అయినా కూడా ఇండ్ల స్థలాల విషయంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఎటువంటి కోర్టు అడ్డంకులు లేని విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు.

సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్, ఐఅండ్‌పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అక్రిడేషన్ కమిటీల ఏర్పాటు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జర్నలిస్టులకు మీడియా అక్రిడేషన్ కమిటీలను ఏర్పాటు ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రస్థాయి మీడియా అక్రిడేషన్ కమిటీని ఏర్పాటు చేస్తూ జనవరి 6వ తేదీ ఉత్తర్వులు జారీ చేసింది. సమాచార శాఖ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025 ప్రకారం రెండు సంవత్సరాల కాలానికి ఈ కమిటీని నియమిస్తున్నట్లు ఆదేశాలలో పేర్కొన్నారు. సమాచార శాఖ డైరెక్టర్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. యూనియన్ల నుంచి ప్రాతినిత్యం వహించే వారిలో జి ఆంజనేయులు (ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్), ఐ వి సుబ్బారావు (ఏపీయూడబ్ల్యూజే), ధిల్లీ బాబు రెడ్డి (ఏపీఎంఎఫ్), నరేష్ బాబు నందన్ (ఏపీ జె ఎఫ్) ప్రాతినిధ్యం వహిస్తుండగా జావ్‌ను అబయన్స్‌లో పెట్టారు. చిన్న మధ్య తరహా పత్రికల సంఘాల నుంచి ఎంఎన్ఆర్‌కె బాబురావు, డి ఉదయభాస్కరరావు ఉన్నారు. పెద్ద, మధ్య తరహా పత్రికల నుంచి ఎం మాధవరావు ఆంధ్రజ్యోతి, వి శ్రీనివాసరావు ఈనాడు, అపూర్వ జై చంద్రన్ ఇండియా టుడేలను ప్రభుత్వం నామినేట్ చేసింది. ఎలక్ట్రానిక్ మీడియా సంఘాల నుంచి వీసం శ్రీనివాసరావు ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్, ఏచూరి శివ ఏపీ ఈ ఎం జె, ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ నుంచి గోరంట్ల వెంకటనారాయణలు ఉన్నారు. వైద్య ఆరోగ్యశాఖ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్, కార్మిక శాఖ నుంచి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, గృహనిర్మాణ శాఖ నుంచి ప్రాజెక్టు డైరెక్టర్, దక్షిణ మధ్య రైల్వే నుంచి డివిజనల్ మేనేజర్ స్థాయి అధికారి, ఏపీఎస్ఆర్టీసీ నుంచి జనరల్ మేనేజర్ స్థాయి అధికారి, సమాచార శాఖ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ లేదా జాయిన్ డైరెక్టర్ నెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీ పదవీకాలం రెండు సంవత్సరాలు. ఇదే రీతిలో జిల్లా స్థాయిలో కూడా కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**అక్రిడిటేషన్ల జారీకి సమావేశాలు**

సమాచార శాఖ కార్యాలయంలో అక్రిడేషన్ కమిటీ సమావేశం రెండుసార్లు జరిగింది. జనవరి 13, 29 తేదీలలో రెండుసార్లు జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టులకు అక్రిడేషన్ల కేటాయింపునకు సంబంధించిన చర్చ జరిగింది. దాదాపు 900 మందికి పైగా అక్రిడిటేషన్ల దరఖాస్తులను పరిశీలించి కార్డుల జారీకి కమిటీ ఆమోదించింది. సమావేశానికి సమాచార శాఖ డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ అధ్యక్షత వహించారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ల జారీకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వీలైనంత త్వరితగతినను మంజూరు చేయాలని సమావేశం భావించింది. ప్రధాన పత్రికలు, న్యూస్ ఛానళ్లు, న్యూస్ ఏజెన్సీలు, ఫ్రీ లాన్సర్లు, వెటర్నన్ జర్నలిస్టులకు అక్రిడేషన్ల జారీ నిమిత్తం ఈ కమిటీ సమావేశమైంది. వివిధ జిల్లాల నుంచి దరఖాస్తు చేసుకున్న వెటర్నన్ జర్నలిస్టులకు కార్డుల జారీ విషయంలో ఇబ్బంది లేకపోయినా బస్సుపాసుల జారీకి సంబంధించి మరింత స్పష్టత కోసం ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్‌తో మాట్లాడిన అనంతరం నిర్ణయం తీసుకుందామని డైరెక్టర్ సూచించారు. కమిటీ సభ్యుల సలహాలను, సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని ముందుగా కార్డుల జారీ జరిగేందుకు వీలుగా సహకరించాలని డైరెక్టర్ కోరారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ కన్వీనర్ వి.శ్రీనివాసరావు, వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్‌కుమార్, సూర్యచంద్రరావు, కార్మికశాఖ, ఆర్టీసిలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

**జిల్లాల్లో సమావేశాలు**

జిల్లాల కమిటీల ఏర్పాటుతో వివిధ జిల్లాల్లో అక్రిడిటేషన్ కమిటీల సమావేశాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు వివిధ జిల్లాల్లో కలెక్టర్లను కలిసి తమకు ప్రాతినిధ్యం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖపట్నం, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, నెల్లూరు, కర్నూలు, గుంటూరు, అన్నమయ్య తదితర జిల్లాల్లో సమావేశాలు జరిగి అక్రిడిటేషన్ల మంజూరుకు నిర్ణయం తీసుకున్నారు.

# జర్నలిజానికి అపరిమిత స్వేచ్ఛ వుందా?

కాసుల ప్రతాపరెడ్డి

జర్నలిజం అంటే అపరిమితమైన స్వేచ్ఛ వున్న రంగమని మనం భ్రమిస్తూ వుంటాం, మనం పదే పదే పత్రికా స్వేచ్ఛ గురించి మాట్లాడుతూ వుంటాం. పత్రికా స్వేచ్ఛ అంటే ఈ కాలంలో మీడియా స్వేచ్ఛ. పత్రికలు, టీవీ చానెళ్లు, పోర్టల్స్‌ను దాటి వార్తా ప్రసారం అనేది యూట్యూబ్‌లకు, సోషల్ మీడియాకు విస్తరించింది. ఇప్పుడు మునుపటిలా వార్తాప్రసారానికి వేదికలు పరిమితం కాదు. ప్రతి ఒక్కరూ వార్తాప్రసారం చేయగలిగిన వేదికలు వున్నాయి. దీంతో సమాచారం ఇబ్బడిముబ్బడిగా మన ముందుకు వస్తున్నది. అయితే, ఆ సమాచారంలో ఎంత నిజం వుంది, ఎంత అబద్ధం అనేది తేల్చుకోవడం తలకు మించిన భారం అవుతున్నది. అబద్ధాలు చాలా వరకు వాస్తవాలుగా చెలామణిలోకి వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితిలో జర్నలిజం కత్తి మీద సాముగానే మారింది. తప్పుడు సమాచారాన్ని అందిస్తే దాన్ని అందించిన జర్నలిస్టుకే కాకుండా దాన్ని ప్రసారం చేసిన సంస్థకు కూడా విలువ తగ్గుతుంది. కొన్నిసార్లు చట్టపరమైన చిక్కులు కూడా రావచ్చు.

అసలు విషయానికి వద్దాం. పత్రికా స్వేచ్ఛకు కూడా కొన్ని హద్దులు, పరిమితులు వున్నాయి. ఒకటి, చట్టానికి సంబంధించిన పరిమితి అయితే రెండోది నైతిక విలువలకు సంబంధించింది. ఈ రెండింటి మధ్య సమతుల్యం పాటిస్తూ సమాచారాన్ని లేదా విశ్లేషణను అందించాల్సి వుంటుంది. పరిశోధనాత్మక కథనాల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి వుంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) (ఎ) పౌరులకు భావ ప్రకటనా స్వేచ్ఛను ప్రసాదించింది. ప్రతి వ్యక్తీ తన అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించవచ్చు. ఈ ఆర్టికల్‌కు లోబడి మాత్రమే మీడియా వార్తాకథనాలు రాయాల్సి వుంటుంది. అంతకు మించిన స్వేచ్ఛ మీడియాకు లేదు. అయితే, జర్నలిస్టులు కొంత మంది తమకు అపరిమితమైన స్వేచ్ఛ వుందని అపోహ పడుతుంటారు. అలా భావించి వార్తాకథనాలను సృష్టిస్తే అది చిక్కులు తెచ్చి పెడుతుంది. ఇది తాజాగా కూడా మన అనుభవంలోకి వచ్చింది.

ఇక చట్టాలకు లోబడి మాత్రమే వార్తాకథనాలు రాయాల్సి వుంటుంది. ఒక జర్నలిస్టు తాను రాసే కథనానికి సంబంధించి తగిన రుజువులను చూపించాల్సి వుంటుంది. వార్తాకథనంలో వాటిని చూపించాల్సిన అవసరం లేనప్పటికీ కేసులను ఎదుర్కోవాల్సి వస్తే తప్పకుండా వాటిని సమర్పించాల్సి వుంటుంది. పలు మీడియా సంస్థల యజమానులు, సంపాదకులు, రిపోర్టర్లు న్యాయస్థానాల్లో కేసులను ఎదుర్కొన్నారు, ఎదుర్కొంటున్నారు. అలా రుజువులను సేకరించకుండా వార్తాకథనాలను ప్రసారం చేస్తే తప్పకుండా శిక్షార్హులు అవుతారు. అవినీతి, వివాహేతర సంబంధాలు, అక్రమాలు వంటి వార్తాకథనాల విషయంలో ఈ జాగ్రత్తలు మరింత మెలకువతో పాటించాల్సి వుంటుంది. కొన్నిసార్లు తమకు అందిన సమాచారం సరైందే అయినా రుజువులు లేకపోతే రాయడం కుదరదు, రాయకూడదు కూడా. ఈ హద్దులను మీడియా దాటుతున్నట్లు తాజా పరిణామాలు తెలియజేస్తున్నాయి. కొన్నిసార్లు ఖండనలతో, క్షమాపణలతో కథ సుఖాంతం కావచ్చు. కానీ తీవ్రమైన ఆరోపణలు చేసినప్పుడు వాటితో బాధిత వ్యక్తులు సరిపెట్టుకోవడానికి ఇష్టపడరు. అప్పుడు కేసులను ఎదుర్కోవాల్సిందే.

మీడియాకు సంబంధించి అత్యంత ముఖ్యమైన మరో విషయం నైతిక విలువలను పాటించడం. నార్ల వెంకటేశ్వరరావు, సురవరం ప్రతాపరెడ్డి, నండూరి రామ్మోహన్? రావు, పొత్తూరి వెంకటేశ్వర రావు, గజ్జెల మల్లారెడ్డి వంటి వారు తెలుగు జర్నలిజానికి నైతిక విలువలకు సంబంధించిన వారసత్వాన్ని అందించారు. దాన్ని అందుకోవడం ఎంతైనా అవసరం. వార్తారచనలో, దాని ప్రసారంలో వ్యక్తిత్వ హననానికి పాల్పడకూడదు, ఇతరుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించకూడదు. కేసు విచారణ జరుగుతుండగా, ఆ కేసుకు సంబంధించిన అంశాలపై కూడా వార్తాకథనాలు రాయకూడదు. అలా రాస్తే అది తీర్పును ప్రభావితం చేసేది అవుతుంది. కేసును ప్రభావితం చేసే వార్తాకథనాలు రాయకూడదు.

ఇవన్నీ జర్నలిస్టులకు ఎవరు చెప్తారు? ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి వంటి మీడియా సంస్థలకు జర్నలిజం స్కూల్స్ వున్నాయి. ఆ స్కూళ్లలో భాషా ప్రయోగం, వాక్య నిర్మాణం, రచనా శిల్పం వంటివాటిపై శిక్షణ ఇస్తారు. అంతేకాకుండా వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ప్రత్యేక ప్రసంగాలు ఇప్పిస్తారు. దానివల్ల జర్నలిస్టుకు వివిధ రంగాల్లోని విషయాలు మాత్రమే కాకుండా ఏవి రాయవచ్చునో, ఏవి రాయకూడదో కూడా తెలిసి వస్తుంది. చాలాసార్లు సీనియర్ల సలహాలు అవసరమవుతాయి. అయితే, చాలా మటుకు ఏ విధమైన పరిజ్ఞానం లేనివాళ్లు కూడా జర్నలిజాన్ని వృత్తిగా స్వీకరిస్తున్నారు. వృత్తిలోకి వచ్చిన తర్వాత నేర్చుకోవాల్సిన అవసరం వుందనే విషయాన్ని కూడా పట్టించుకోవడం లేదు. ఇది నేటి దురవస్థకు కారణం.

పత్రికా స్వేచ్ఛ అనేది జర్నలిస్టులకు సంక్రమించే స్వేచ్ఛగా భావించే రోజులు గతంలో వుండేవి. కానీ అది పూర్తిగా యజమానులు స్వేచ్ఛగా పరిణమించింది. అయితే, మీడియా సంస్థలకు రాజకీయ విధానం (పాలిసీ) వుంటుంది. ఆ పాలిసీకి లోబడి జర్నలిస్టులు వార్తాకథనాలను రాయాల్సి వుంటుంది. అయితే, వార్తాకథనాల రచనకు అది పెద్ద ఆటంకంగా వుండేది కాదు. తాము బలపరిచే రాజకీయ

పార్టీకి లేదా రాజకీయానికి లేదా సిద్ధాంతానికి వ్యతిరేకంగా వార్తాకథనాలు రాకుండా వుంటే యాజమాన్యాలు సరిపెట్టుకునేవి. కానీ, ఇప్పుడు పరిస్థితి అలా లేదు. జర్నలిస్టులకు వేతనాలు ఇవ్వకుండా అడ్వర్టయిజ్‌మెంట్ టార్గెట్లు పెట్టే యాజమాన్యాలు ముందుకు వచ్చాయి. దానివల్ల తమకు అడ్వర్టయిజ్‌మెంట్ల రూపంలో డబ్బులు సమకూరిస్తే చాలు అని అనుకుంటున్నాయి. అడ్వర్టయిజ్‌మెంట్లు తేవడానికి నిరాకరించే స్వేచ్ఛ గతంలో రిపోర్టర్లకు వుండేది. ఇప్పుడు వార్తారచనల కన్నా రిపోర్టర్లకు అదే ముఖ్యమైన పనిగా మారింది. బ్లాక్ మెయిలింగ్ అనేది ఈ క్రమంలో పెరుగుతూ వచ్చింది. ఈ క్రమంలోనే జర్నలిస్టు సంఘాల పాత్ర కుదించుకపోయింది. వేతనాల చెల్లింపు, ఇతర సౌకర్యాల కల్పన వంటి డిమాండ్లను పక్కన పెట్టి సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వాలను ఒప్పించే పాత్రను నిర్వహించడానికి మాత్రమే పరిమితం కావాల్సి వస్తున్నది.

కార్యనిర్వాహక రంగం అధికార పరిధుల్లోకి కూడా జర్నలిస్టులు ప్రవేశిస్తున్నారు. అధికారులు నిర్వహించాల్సిన విధుల్లోకి వాళ్లు ప్రవేశించి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారు. అయితే, అటువంటి సందర్భాల్లో అధికారులు నిర్వహించాల్సిన పాత్రను గుర్తింపజేసి, ఆ అక్రమాలను ఆపేలా చూడాల్సింది పోయి, యాజమాన్యాలకో, తమ సొంతానికో ఆర్థిక వనరులను సమకూర్చి పెడుతున్నారు, సమకూర్చుకుంటున్నారు. ఇది ఒక సంప్రదాయంగా మారింది. దీంతో జర్నలిస్టులు అంటే సమాజంలోకి గౌరవం తగ్గుతూ పోయింది.

అన్ని పరిమితులనూ అతిక్రమించే ‘బలుపు’ ఒక్కటి మీడియా రంగంలో చోటు చేసుకుంది. తాము ఏం చేసినా కూడా చెల్లుబాటు అవుతుందనే లక్షణం అది. అది వెర్రితలలు వేస్తూ వుంది. సామాజిక హితం అనేది మీడియా రంగంలో కనుమరుగైంది. విలువలకు కట్టుబడి, జర్నలిజంలో కొనసాగినవారిపై చేతగానివాళ్లు అనే ముద్ర వేస్తున్నారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడే స్థితిలో వున్నాం.

అయితే ఇప్పటికీ, విలువలకు కట్టుబడిన జర్నలిస్టులు వున్నారు. కానీ వారి గొంతు పీలగా వుంది. ఇటువంటి జర్నలిస్టులకు క్షమాపణ కోరాల్సిందే. కానీ మీడియాలోని దుష్పరిణామాల గురించి మాట్లాడకపోవడం సరి కాదు.

# 50 ఛానళ్ళ లైసెన్సులు వాపస్

డిజిటల్ మీడియా ప్రభావం ఎంతగా పెరుగుతున్నప్పటికీ శాటిలైట్ ఛానళ్ల పరిశ్రమకు గడ్డుకాలం దాపురించింది గత మూడు ఏళ్లలో సుమారు 50 చానళ్లు తమ లైసెన్సులను ప్రభుత్వానికి తిరిగి ఇచ్చివేశాయి. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం లైసెన్సులను వదులుకున్న వారిలో జియో, స్టార్, జి ఎంటర్టైన్మెంట్, ఈనాడు టెలివిజన్, టీవీ టుడే, నెట్వర్క్, ఎన్డిటీవీ వంటి పెద్ద సంస్థలు కూడా ఉన్నాయి. ప్రేక్షకులలో వస్తున్న మార్పులు డిజిటల్ విప్లవం ప్రకటనల ఆదాయంపై పడుతున్న ప్రభావమే ఈ పరిస్థితికి కారణం. సోనీ పిక్చర్స్, నెట్ వర్క్ ఇండియా సంస్థ కూడా 26 డౌన్ లింకింగ్ అనుమతులను వెనక్కు ఇచ్చేసింది. ప్రజల అలవాట్లలో వస్తున్న మార్పుల వల్ల పేటివి వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి లోనవుతోంది. ఆర్థికంగా బలంగా ఉన్న కుటుంబాలు ఓటిటి ప్లాట్ ఫారం వైపు ఆకర్షితులవుతుంటే సామాన్య వర్గాలు ఉచితంగా లభించే డిడి ఫ్రీ డిష్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీనివల్ల డిటిహెచ్ పే కస్టమర్ల సంఖ్య 2019లో 7.2 కోట్లు ఉండంగా 2024 ఆర్థిక సంవత్సరం నాటికి 6.2 కోట్లకు పడిపోయింది. మునుముందు ఈ సంఖ్య ఇంకా తగ్గే అవకాశం ఉందని క్రిసిల్ రిపోర్టు హెచ్చరించింది. ప్రకటనల ఆదాయం వల్ల కూడా ఆశించిన స్థాయిలో అందడం లేదు మొత్తం అడ్వర్టైజ్మెంట్ మార్కెట్ 2025 లో 9.2శాతం వృద్ధి చెంది 1.8 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసినప్పటికీ టీవీ ప్రకటన ఆదాయం మాత్రం 1.5శాతం తగ్గి 47,740 కోట్లకు పరిమితం కావచ్చని డబ్ల్యూ పిసి అంచనా వేసింది. హిందీ వినోద రంగంలో టాప్ టెన్‌లో కొనసాగుతున్న దంగల్ ఛానల్ కూడా దంగల్ హెచ్‌డి, దంగల్ ఒడియా లైసెన్సులను వదులుకుంది.




### భారతీయ వార్తాపత్రిక దినోత్సవం

భారతీయ వార్తాపత్రిక దినోత్సవాన్ని 29 జనవరి 1780న మొదటి భారతీయ వార్తాపత్రిక ‘హికీస్ బెంగాల్ గెజెట్’, స్థాపించిన సందర్భంగా జరుపుకుంటారు. ఈ పత్రికని‘కలకత్తా జనరల్ అడ్వర్టైజర్’ అని కూడా పిలుస్తారు. ఇది మొదటి వారపత్రిక. ఇండియన్ న్యూస్‌పేపర్ సొసైటీ ప్రకారం, ప్రతి సంవత్సరం జనవరి 29న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద వార్తాపత్రిక మార్కెట్‌ను కలిగి ఉంది, బారతదేశంలోని 22 షెడ్యూల్డ్ బాషలలో దేశ వ్యాప్తంగా మాట్లాడే అనేక ఇతర భాషలలో ప్రచురణలు ఉన్నాయి. హిందీ భాషా వార్తాపత్రికలు అత్యధికంగా సర్క్యులేషన్ కలిగి ఉన్నాయి, ఆ తర్వాత ఇంగ్లీష్ తెలుగు ఉన్నాయి. కరోనా కాలంలో అన్ని రంగాలు దెబ్బతిన్నట్లే పత్రికా రంగం కూడా దెబ్బతిన్నది.

# లేబర్ కోడ్స్ నోటిఫై చేసిన కేంద్రం




కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు సంబంధించి డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫై చేసింది. 2026 ఏప్రిల్ ఒకటి నుంచి వీటిని దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకొచ్చే ఉద్దేశంతో ఈ రూల్స్‌ను ప్రచురించింది. ఇది ఉమ్మడి జాబితాలోకి వచ్చే అంశం కావడంతో ఆయా రాష్ట్రాలు కూడా ఈ నిబంధనలను నోటిఫై చేయాల్సి ఉంటుంది. అలాగే వేతనాలు, సామాజిక భద్రత, పారిశ్రామిక సంబంధాలు, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన కోడ్ల ముసాయిదా నిబంధనలపై అభిప్రాయ సేకరణ చేపట్టనున్నది. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ 2020 కి 30 రోజులు, మిగిలిన మూడు కోడ్‌లకు 45 రోజులు గడువు ఇచ్చింది. గతంలో రాష్ట్రాలు డ్రాఫ్ట్ రూల్స్‌ను ప్రచురించినప్పటికీ కొన్ని నెలలు గడిచిపోయిన నేపథ్యంలో ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా మరోసారి ముసాయిదా రూల్స్‌ను ప్రచురించాల్సి ఉంటుంది. కొత్త లేబర్ కోడ్‌లను నోటిఫై చేసే వరకు పాత చట్టాలు అమలులో ఉంటాయి. ఈ కోడ్లలో వేజ్ అలవెన్స్, గ్రాట్యూటీకి సంబంధించిన నిబంధనలు పొందుపరిచారు.

కొత్త లేబర్ కోడ్‌లలో వేజ్ నిర్వచనం

కొత్త లేబర్ కోడ్లలో వేజ్ అనే పదానికి నిర్వచనం ఇచ్చారు. అందులో బేసిక్ పే, డియర్‌నెస్ అలవెన్స్, రిటైనింగ్ అలవెన్స్ ఉంటాయి. మిగిలినవి అలవెన్స్ రూపంలో ఉంటాయి. ఉద్యోగికి చెల్లించే మొత్తం వేతనంలో అలవెన్సులు 50శాతం మించకూడదు. అంటే ఇకపై తక్కువ బేసిక్ పే చూపించడానికి వీల్లేదు. పర్ఫార్మెన్స్ బెస్ట్ ఇన్సెంటివ్స్, ఎంప్లాయి స్టాక్ ఆప్షన్స్, వేరియబుల్ పే, రీయింబర్స్మెంట్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటివి 50 శాతం నిబంధన పరిధిలోకి రావు. వీటిని వేజెస్‌గా పరిగణించరు. ఉదాహరణకు ఒక వ్యక్తి వేతనం 70000 అనుకుందాం. ప్రస్తుతం 20,000 బేసిక్ డిఏ మిగిలిన 50,000 అలవెన్సుల రూపంలో చెల్లిస్తున్నారు అనుకుందాం. 50శాతం పరిమితి కారణంగా 25000 వేతనంగా చెల్లించి మిగిలిన 15000 వేజెస్‌లో కలపాలి. పనిచేసిన కాలానికి గాను ఏడాదికి 15 రోజుల చొప్పున చివరి వేతనాన్ని గ్రాడ్యుటీ కింద చెల్లించాలి. ఉద్యోగి రాజీనామా, తొలగింపు, రిటైర్మెంట్, ఫిక్స్డ్ టర్మ్ కాంట్రాక్ట్ ముగిసినప్పుడు ఈ గ్రాట్యూటీని చెల్లించాలి. ఉద్యోగి మరణించినప్పుడు, వైకల్యానికి గురైనప్పుడు, కాంట్రాక్టు ముగిసినప్పుడు ఐదేళ్లు పనిచేసే ఉండాలని నిబంధన వర్తించదు. 2025 నవంబర్ 21 నుంచి గ్రాట్యూటీ నిబంధనలు అమల్లోకి వచ్చాయి.

నూతన లేబర్ కోడ్లతో కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందని కేంద్రం అంటుంది. మరోపక్క కార్మిక సంఘాలు పాత చట్టాల్లో ఉన్న హక్కులు డిమాండ్ల కోసం ఉద్యమాలు చేపట్టి సాధించుకున్నామని పేర్కొంటున్నాయి. కార్మికుల హక్కులు, ప్రయోజనాలు కాలరాసేలా నూతన చట్టాలు ఉన్నాయని అంటున్నాయి. ఈ కార్మిక చట్టాలతో యాజమాన్యాలకి మేలు జరుగుతుందని అంటున్నాయి.



## ఎపిబిజెఎ నాయకుడు మధుకు నివాళి

ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకునిగా ఉంటూ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసిన మధు కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆ వ్యాధికి చికిత్స తీసుకుంటుండగా కిడ్నీలు దెబ్బతినడంతో ఒక కిడ్నీ తొలిగించాల్సి వచ్చింది. విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ హఠాత్తుగా మరణించాడు. మధు 24/7 టివి ఛానల్‌లో పనిచేశాడు. అంతకుముందు స్టుడియో ఎన్‌లో కొంతకాలం ఉన్నాడు. ఎపిబిజెఎ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవాడు. మధు మరణవార్త తెలిసిన వెంటనే ఎపిబిజెఎ కన్వీనర్ వి.శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మధు కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

# గుంటూరులో తెలుగు సభలు

**భండారు శ్రీనివాసరావు**

ఈ సభలు జరిగినప్పుడు నేను గుంటూరులో లేను. హైదరాబాద్‌లో కూడా లేను. పైపెచ్చు ఒడిషా అనే పాత ఒరిస్సా పాత రాజధాని అతి పురాతన నగరం కటక్‌లో వున్నాను.

సాంఘిక మాధ్యమాల ద్వారా గుంటూరు సభలు గురించి తెలుసుకున్నప్పుడు గుర్తుకి వచ్చిన అతి పాత జ్ఞాపకాలు.

పత్రిలో పొడుగు పింజ పత్తి, పొట్టి పింజ పత్తి అని రెండురకాలు. "తెలుగదేల యన్న....." అనే శీర్షికతో సూర్యలో నేను ఏడేళ్ల క్రితం రాసింది పత్తిలో మొదటి రకం. అంత దీర్ఘ సుత్తి బాబోయ్ అనుకునే వాళ్ళకోసం ఇదిగో ఈ పొట్టి పింజ పత్తి. అంటే వెనకటి రోజుల్లో ఆదివారం మధ్యాన్నం రేడియోలో వచ్చేవి చూశారు, 'సంక్షిప్త శబ్ద చిత్రం' అలాగన్నమాట.

కలం కూలీ, ప్రముఖ పాత్రికేయులు, కీర్తిశేషులు జి. కృష్ణ ఒకప్పుడు చెప్పిన తెలుగు ముచ్చట్లు మరోసారి గుర్తుకు వస్తున్నాయి.

పూర్వపు మద్రాసు రాష్ట్రం నుంచి వేరుపడి ఏర్పడ్డ ఆంధ్ర రాష్ట్రానికి, ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా వున్న రోజులు. రమేశన్ అనే తెలుగు తెలిసిన తమిళ అధికారి గుంటూరు కలెక్టర్‌గా వుండేవారు.

తెలుగువాడు కాకపోవడం వల్ల కావచ్చు, ఆయనకు తెలుగంటే వల్లమాలిన అభిమానం. అంచేత, జిల్లా కలెక్టర్‌కి పంపుకునే ఆర్జీలను తెలుగులో పంపుకోవచ్చని ప్రకటించాడు. ఇంగ్లీష్ వచ్చిన వాళ్లకు ఈ నిర్ణయం తలవంపులుగా అనిపించి పోయి ప్రకాశం గారికి పిర్యాదు చేశారు. ఆంధ్రకేసరికి కోపం వచ్చింది.

రమేశన్‌ని సంజాయిషీ అడిగారు. ఆయన ఈనాటి అధికారుల కోవలోని వాడు కాదు కాబట్టి ధైర్యంగా జవాబు చెప్పాడు, 'ఆంధ్ర రాష్ట్రం వచ్చింది కదా. అది ఏర్పడిన సిద్ధాంతం ప్రకారం ఇట్లా ప్రకటించాను' అంటూ.

మరి ఆంధ్ర కేసరి కూడా ఈనాటి నాయకుల బాపతు కాదుకదా! అధికారి చెప్పింది విని, సరే అని ఒప్పుకుని, తన చెవులు కొరికిన వాళ్ళను తరువాత చెడామడా ఉతికేసాడు.

ఆంగ్లంలో పెద్ద చదువులు చదవకుండానే పెద్ద పెద్ద ఇంగ్లీష్ పత్రికల్లో పనిచేసిన కృష్ణ గారికి, రమేశన్ మాదిరిగానే తెలుగు అంటే మంచి అభిమానం. కాన్వెంటు స్కూళ్ళకు ఆయన పెట్టిన ముద్దు పేరు మమ్మీ డాడీ బడులు.

ఆయన చెప్పినదే మరో తెలుగు కథ.

1990లో కాబోలు, హైదరాబాదులోని అంతర్జాతీయ తెలుగు సంస్థ కార్యాలయానికి దక్షిణాఫ్రికా నుంచి పీ.ఎం. నాయుడు అనే పెద్దమనిషి వచ్చాడు. ఆయన అంతదూరం నుంచి వచ్చి మన ప్రభుత్వాన్ని అడిగింది ఏమిటో తెలుసా, 'ఒకరిద్దరు తెలుగు పండితుల్ని ఇవ్వండి, ఆఫ్రికాలో మా పిల్లలకు తెలుగు నేర్పుకుంటాము' అని.

స్వతంత్రం వచ్చిన తరువాత ఏర్పడ్డ భాషాప్రయుక్త రాష్ట్రాలలో మొట్టమొదటిది ఆంధ్రప్రదేశ్. కృష్ణ గారు అనేవారు, అలాంటి ఆంధ్రప్రదేశ్ లో ఇంటాబయటా తెలుగు 'హుష్ కాకి'.

అయితే, తెలుగు భాష పరిస్థితి మునపటంత దయనీయంగా లేదు.

ఇంటర్ నెట్ ఆగమనంతో తెలుగు భాష మరో మృతభాషగా మారిపోతుందనే భయాలు వట్టివని తొందర్లోనే తేలిపోయింది.

భాష బతకాలంటే కేవలం మాట్లాడితే సరిపోదు, రాయడం, చదవడం వచ్చి తీరాలి అంటారు. ఈరోజు సోషల్ మీడియాలో అలాటి చక్కదనాల తెలుగు సౌరభం వెల్లివిరుస్తోంది. తెలిసిన వారి నుంచి తెలియని వారు నేర్చుకునే వేదికగా కూడా ఈ మీడియా ఉపయోగపడుతోంది.

తెలుగు భాష ఈ మాత్రం ప్రాణంతో నిలబడి ఉన్నదంటే నిజానికి బ్లాగర్, ఫేస్ బుక్, వాట్స్ ఆప్ వంటి అధునాతన మీడియాలే కారణం అనడం అతిశయోక్తి కాదు.

ఇప్పుడు అనేకమంది ప్రతి రోజూ తెలుగులో రాస్తున్నారు. తెలుగులో రాసింది చదువుతున్నారు. తెలుగులో అభిప్రాయాలు పరస్పరం తెలుపుకుంటున్నారు. ఇదొక శుభ పరిణామం.

అయితే ఇదొక్కటే సరిపోదు.

భాషలను, సంస్కృతులను పరిరక్షించాల్సిన బాధ్యత ఒకనాడు ప్రభువులది, ఈనాడు మాత్రం ప్రజాప్రభుత్వాలది.

ఉపశృతి: 1980 లో కాబోలు మిమిక్రీ వేణుమాధవ్ కొంతమంది కళాకారులతో కలిసి మారిషస్, దక్షిణాఫ్రికా దేశాల్లో పర్యటించారు. అప్పుడు వారికి డర్బన్ నగరంలో 'వరంగల్లు వీధి' కనిపించింది. వివరం అడిగితే అక్కడివాళు చెప్పారట. ఆ నగరంలో తెలుగు వాళ్ళు వుండే వీధికి మీ ఇష్టం వచ్చిన పేరు పెట్టుకోండని నగరపాలక సంస్థ సూచించింది. అంతే! అందరూ కలిసి మరో మాట లేకుండా వరంగల్ పేరు పెట్టుకున్నారట.

తెలుగుతనం, తెలుగు అభిమానం చూడాలంటే ముందుముందు విదేశాలకు వెళ్ళాలేమో!

# తెలంగాణలో అక్రిడిటేషన్ల గడువు ఫిబ్రవరి వరకు పొడిగింపు

జర్నలిస్టులకు కార్డుల జారీకి మరో రెండు నెలల సమయం పట్టనున్నందున గడువును ఫిబ్రవరి 28 వరకు అధికారులు పొడిగించారు. అలాగే బస్సు పాసుల గడువును కూడా ఫిబ్రవరి చివరి వరకు పొడిగించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రస్తుత కార్డుల పైనే ఫిబ్రవరి 28వ తేదీ వరకు బస్సు పాసులు జారీ చేయాలని సమాచార ప్రజాసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్ ప్రియాంక తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ గడువు జనవరి 31తో ముగుస్తున్నది. కొత్త కార్డుల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకునేందుకు త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనున్న నేపథ్యంలో జర్నలిస్టులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు బస్సు పాసులు గడువును ఫిబ్రవరి 28 వరకు పొడిగించాలని కోరారు.



# లక్ష్మణరావు కృషి ఎనలేనిది

సీనియర్ జర్నలిస్టు విశ్రాంత సాక్షి సీనియర్ ఎడిటర్ టీకే లక్ష్మణరావు పత్రిక రంగానికి అందించిన సేవలు ఎనలేని మనీ వక్తలు కొనియాడారు. పత్తిపాడు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణరావు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స మృతి చెందారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంతాప సభ జరిగింది. ఎంపీపీ గొల్ల క్రాంతి సుధాకర్ వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా రంగంలో అంచలంచెలుగా ఎదిగి ఎడిటర్ స్థాయికి చేరిన టీకే లక్ష్మణరావు జర్నలిస్టులకు ఎనలేని సేవలు అందించాలని కొనియాడారు. డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీవోలు కెవిఎస్, కాశీ విశ్వనాథం, ఉషారాణి, పక్షం నాయకులు సింగినీ దేవి, నత్తిరాజు, ధర్నాలకోట శీను, ముదిరి దొరబాబు, రొంగల ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు, స్థానిక జర్నలిస్టులు కే బాబురావు, పి రామకృష్ణ, సిహెచ్ సాయిప్రసాద్, జి శివశంకర్, బి బాలకృష్ణ సచివాలయ సిబ్బంది తదితరులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**ఆదర్శవాది లక్ష్మణరావు**

జర్నలిస్ట టీకే లక్ష్మణరావు మండలంలో మారుమూల గ్రామమైన టి రాయవరంలో నైట్ స్కూల్ నిర్వహించి ఇతర యువతను ఉన్నత భావాలవైపు ఆలోచింపజేసేలా చేసిన ఆదర్శవాది అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొగత బంగారురాజు కొనియాడారు. రాష్ట్రంలో ఉన్న ప్రజాతంత్ర వాదులకు వామపక్ష విప్లవ ఆలోచన వరులకు పత్రిక రంగం ద్వారా మరువలేని సేవలు అందించిన లక్ష్మణరావు విలేకరులకు ఆదర్శప్రాయుడని బొగత ఆయనతో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు.

# మంత్రి మనోహర్‌తో జర్నలిస్టుల సమావేశం



రాష్ట్ర ఆహార పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు సభ్యులు మంత్రి కార్యాలయంలో సమావేశం అయ్యారు. జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. తెనాలిలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు కనపర్తి రత్నాకర్ చిత్రీకరించిన సినిమా విశేషాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఎంపికైన ఏపీ బీజేపీ కన్వీనర్ సేసం ప్రదీప్‌ను అభినందించారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ తెనాలి పట్టణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తెనాలి ప్రాంత అభివృద్ధికి పలు ప్రణాళికలు సిద్ధం చేస్తామని పట్టణ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులను కోరారు. తెనాలి పట్టణాభివృద్ధికి తాను చేసే కృషిలో జర్నలిస్టులు తోడుగా నిలిచి సహకరించాలని ఆయన కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందని మంత్రి నాదెళ్ల మనోహర్ హామీ ఇచ్చారు. సమావేశంలో తెనాలి డివిజన్ అధ్యక్షులు అంబటి శ్యాంసాగర్, కార్యదర్శి అచ్యుత సాంబశివరావు, ఎస్ ఎస్ జహీర్, ఉప్పలపాటి షణ్ముఖేశ్వరరావు, శేషం ప్రదీప్, చొప్పవరపు చంద్రశేఖర్, విష్ణు, మొలకల లక్ష్మణరావు, వి నాయుడు, మాలేపాటి తిరుమలేశ్వర్రావు, కరేటి సాంబశివరావు మోతుకూరి నాగమల్లేశ్వరరావు, జనం గులా వెంకట సిద్ధార్థ చింత మణికుమార్ కోడూరు నాగరాజులు పాల్గొన్నారు.

## రామచంద్రమూర్తికి గజ్జల మల్లారెడ్డి పురస్కారం

సీనియర్ సంపాదకుడుగా పని చేసిన డాక్టర్ కొండుభట్ల రామచంద్రమూర్తికి గజ్జల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారం ఇవ్వనున్నట్లు యోగివేమన వర్సిటీ వైస్ ఛాన్సలర్ గజ్జల మల్లారెడ్డి ట్రస్ట్ అధ్యక్షుడు ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ప్రకటించారు. రామచంద్రమూర్తి తన రచనలతో సమాజాన్ని మేలుకొలిపే ప్రయత్నం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని వివిధ పత్రికలలో ఎలక్ట్రానిక్ మాధ్యమాలలో ఆయన పని చేసి గుర్తింపు పొందారని తెలిపారు. కాగా సీనియర్ జర్నలిస్టులు కె. శ్రీనివాస్, తెలకపల్లి రవిని కూడా పురస్కారాలకు ఎంపిక చేసామన్నారు.



వీరి ముగ్గురికి ఫిబ్రవరిలో గజ్జల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారాలను అందజేస్తామని తెలిపారు. పురస్కారం కింద 50 వేల నగదుతో పాటు జ్ఞాపిక అందజేస్తామన్నారు. ఆంధ్రప్రభ దినపత్రికలో వృత్తి జీవితాన్ని ఆరంభించిన కె.రామచంద్రమూర్తి అనంతరకాలంలో వివిధ దినపత్రికలలో సంపాదకునిగా పనిచేశారు. ఆయన ఉదయం దినపత్రికకు ఢిల్లీ బ్యూరో చీఫ్‌గా పనిచేశారు. ఉదయం, ఆంధ్రజ్యోతి దినపత్రికలకు సంపాదకులుగా ఉన్నారు. హెచ్ఎంటివి వ్యవస్థాపక సంపాదకులు. ఆ సంస్థ ఆధ్వర్యంలోనే హాన్స్ ఇండియా ఆంగ్లపత్రిక ఆయన సంపాదకత్వంలో వెలువడింది. సాక్షి దినపత్రికలో ఎడిటోరియల్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. కొంతకాలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఉన్నారు. వృత్తి జీవనాన్ని ప్రతిబింబించే పలు గ్రంథాలను తెలుగులో, ఆంగ్లంలో రచించారు.

## మీడియాపై బిజెపి మంత్రి చిందులు

మధ్యప్రదేశ్ బిజెపి మంత్రి కైలాష్ విజయ వర్గీయ మీడియాపై విరుచుకుపడ్డారు. అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇండోర్‌లోని భగీరథ పురా ప్రాంతంలో జరిగిన కలుషిత తాగునీటి ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఎదురుదాడికి దిగారు. భగీరథపురా ఇండోర్ వన్ అసెంబ్లీ నియోజకవర్గం నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో కలుషిత నీటితో అతిసారం కారణంగా ఎనిమిది మంది మరణించగా 212 మంది ఆసుపత్రి పాలయ్యారు. 50 మంది డిశ్చార్జ్ కాగా పలువురు చికిత్స పొందుతున్నారు. ఈ అంశంపై రాష్ట్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖ మంత్రి విజయ వర్గీయను మీడియా వివరణ కోరింది. భగీరథ పురాకు చెందిన పలువురు రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు చెల్లించిన బిల్లులు ఎందుకు వాపసు పొందలేదని, నివాసితులకు త్రాగునీటి ఏర్పాట్లు ఎందుకు చేయలేకపోయారని పాత్రికేయులు నిలదీశారు. దీంతో ఆగ్రహించిన మంత్రి పనికిరాని ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారంటూ ఓ విలేకరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండోర్‌లో నీటి కాలుష్యం కారణంగా మరణించిన వారి సంఖ్య ఎనిమిది నుంచి పదికి చేరిందని, బాధ్యత వహించాల్సిన బిజెపి నాయకుడు అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జితు పట్వారి విమర్శించారు.



**సమాచార హక్కు చట్టం కమిషనర్లుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చీఫ్ సెక్రటరీ విజయానంద్‌ను కలిసిన దృశ్యం**

# కొయ్యలగూడెంలో శంకర్రావుకు సత్కారం



జిల్లాలో పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏలూరు జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ కె ఎన్ శంకర్రావు అన్నారు. కొయ్యలగూడెం ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్లో కొయ్యలగూడెం మండల ఏపీ డబ్ల్యు జేఎఫ్ అనుబంధ మైన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర్రావుకు అభినందనసభ జరిగింది.


ఈ సమావేశానికి ప్రెస్‌క్లబ్ పూలపల్లి కృష్ణబాబు అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా శంకర్రావుకు స్థానిక పాత్రికేయులు వారి సమస్యలను తెలియజేశారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులందరికీ మీడియా అక్రిడేషన్‌లు మంజూరయ్యేలా చూస్తానని అన్నారు. ముఖ్య అతిధి ఎంపీడీవో కొమ్మా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో పాత్రికేయ వృత్తి ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.కొయ్యలగూడెం మీడియా ఈ విషయంలో ముందు ఉందని అభినందనలు తెలిపారు. అనంతరం శంకర్రావును కిరణ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించారు. జ్ఞాపికను బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణబాబు, ఏ వీడి సీతారామరాజు, ఎం సాయిబాబా, సిరిబత్తుల సురేష్, షేక్. ఆలీం, మన్నే. దుర్గ బాబు, జొన్నకూటి.మహేష్, ప్రేమ్ కుమార్, జంగారెడ్డిగూడెం ఫెడరేషన్ నాయకులు కలపాల శ్రీనివాస్, గొల్ల మండల శ్రీనివాస్, కృష్ణ, బి ప్రసాద్ వర్మ పాల్గొన్నారు.

# ఐక్యతతోనే జర్నలిస్టుల అభివృద్ధి సాధ్యం

జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) సమావేశం జనవరి 27న నిర్వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగాలని, వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలపై పరస్పరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వాటిని సమిష్టిగా ఎదుర్కొనడమే ఏకైక మార్గమని నాయకులు పేర్కొన్నారు. వచ్చే నెలలో నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశాన్ని జయప్రదం చేసే దిశగా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ నాయకులు అప్పారావు, కొప్పుల సాయి, నక్కా శ్రీనివాస్, చాపల లక్ష్మణ్, మద్రి జాన్ మోసెస్, ఓబిలిశెట్టి రవి, కూరాకుల సత్యనారాయణ, మేకల మంగరాజు, కడిమి సాయి, జాలా వంశీ, మారుముడి జయంత్, బట్టు సందీప్, కూరాకుల రామాంజనేయులు, వారిగేటి బెంజ్, బల్లె రవికుమార్, మరీదు మంగరాజు తదితరులు పాల్గొన్నారు.





# ఎపిబిజెఏ మధు మృతి

ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న మధు ఆకస్మాత్తుగా మరణించారు. ఆయన కొద్దికాలంగా అస్వస్థులుగా ఉన్నారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే ఎపిబిజెఏ కన్వీనర్ వి.శ్రీనివాసరావు వెళ్లి నివాళు లర్పించి సంతాపం తెలియజేశారు.

# 2025లో భారతదేశంలో భావప్రకటనా స్వేచ్ఛ

జనవరి 3న బస్తర్‌లోని సెప్టిక్ ట్యాంక్‌లో జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకార్ కనిపించకుండా పోవడం, అతని మృతదేహం సెప్టిక్ ట్యాంక్‌లో కనుగొన్న కొన్ని రోజుల తర్వాత 2025కి అరిష్ట ప్రారంభం. భారతదేశంలో భావప్రకటన స్వేచ్ఛ రక్షణ ఆందోళనకరమైన విచ్ఛిన్నతను సూచిస్తుంది. ఈ సంవత్సరం పొడవునా 14,875 ఉల్లంఘనలు నమోదయ్యాయి, వీటిలో తొమ్మిది హత్యలు - ఎనిమిది మంది జర్నలిస్టులు, ఒక సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్, ఎనిమిది మంది జర్నలిస్టులతో సహా 117 పౌరుల అరెస్టులు, అపూర్వమైన 11,385 సెన్సార్‌షిప్ కేసులు, 208 చట్టపరమైన చర్యలు సామూహిక సెన్సార్‌షిప్‌ను సూచిస్తాయి. బహుళ వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

గత దశాబ్దంలో భారతదేశం భావ ప్రకటనా స్వేచ్ఛ దుర్భరమైన రికార్డు కొత్తది కానప్పటికీ, ఫ్రీ స్పీచ్ కలెక్టివ్ నమోదు చేసిన సూక్ష్మ డేటా సెన్సార్‌షిప్, ఇంటర్నెట్ నియంత్రణ గణాంకాల పెరుగుదల అన్ని పౌరులను ఎలా దుర్బలంగా మార్చిందో వివరిస్తుంది. మరణాలు, దాడులు, అరెస్టుల నుండి వార్తలు, సినిమా, సాహిత్యం, విద్యా రంగాలలో సెన్సార్‌షిప్ వరకు చట్టపరమైన ఛార్జీలతో పాటు, సమాచార స్వేచ్ఛా ప్రవాహాన్ని నియంత్రించే ప్రభుత్వ విధానాలు, చట్టాల వరకు ఈ ఉల్లంఘనలు ఉన్నాయి.

నమోదు చేసిన సెన్సార్‌షిప్ గణాంకాలలో మే నెలలో భారతదేశంలో 'ఎక్స్'లోని 8000 కంటే ఎక్కువ ఖాతాలను నిలిపివేయడానికి భారత ప్రభుత్వం చేసిన సామూహిక అభ్యర్థనలు జూలైలో మరో 2354 ఖాతాలు ఉన్నాయి. భారతదేశంలో య్యాప్స్ నిలిపివేయబడిన అన్ని ఖాతాల నిర్దిష్ట వివరాలు బహిరంగంగా అందుబాటులో లేనప్పటికీ, ఈ సంఖ్యలు ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేయవచ్చు, ఎందుకంటే సహయోగ్ పోర్టల్‌కు వ్యతిరేకంగా కర్ణాటక హైకోర్టులో 'ఎక్స్' చేసిన సమర్పణలో, జనవరి-జూన్ 2025 మధ్య కంటెంట్‌ను తొలగించడానికి 29,118 ప్రభుత్వ అభ్యర్థనలు వచ్చాయని వాటిలో 26,641 అభ్యర్థనలను పాటించామని పేర్కొంది. ఇంటర్నెట్ నియంత్రణకు సంబంధించిన ఇతర సంఘటనలు 3070గా ఉన్నాయి,

వీటిలో షట్‌డౌన్‌లు, యాప్‌ల బ్లాకింగ్ జనవరి, ఫిబ్రవరి 2025 నెలల్లో ఐటీ మంత్రిత్వ శాఖ వివిధ ఆన్‌లైన్ మధ్యవర్తులకు జారీ చేసిన 785 బ్లాకింగ్ ఆదేశాలు ఉన్నాయి.

గత సంవత్సరంలో డేటా గోప్యతను రక్షించడానికి ఉద్దేశించినట్లుగా కనిపించే ఆంక్షలతో కూడిన చట్టపరమైన, నియంత్రణ విధానాలు వేగంగా అమలయ్యాయి. కానీ స్వతంత్ర విచారణ భిన్నాభిప్రాయాలను దేశద్రోహ చర్యలుగా భావించే మెజారిటీవాద రాజ్యం వైపు అనివార్యమైన పయనాన్ని నొక్కి చెప్పింది, సెన్సార్‌షిప్‌పై ఏకపక్ష ఆదేశాలు జారీ చేయడానికి రాష్ట్రంలోని వివిధ విభాగాలను మోహరించడమే. స్వీయ-సెన్సార్‌షిప్ పెరిగినప్పటికీ, అనధికారికంగా సంస్థాగత యంత్రాంగాల ద్వారా దానిని నిర్దేశించే రహస్య హస్తం మీడియా కథనాలను నియంత్రించడానికి పెద్ద కార్పొరేట్లు చేసిన బహిరంగంగా శక్తివంతమైన ప్రయత్నాలు 2025లో మరింత స్పష్టంగా కనిపించాయి.

వివిధ ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలలో భారతదేశ ర్యాంకింగ్ చాలా సంవత్సరాలుగా పడిపోతూనే ఉంది. 2025లో కూడా ఈ పతనం కొనసాగింది. 40 దాడులు జరిగాయి, వాటిలో 33 మంది జర్నలిస్టులపై జరిగాయి. వేధింపులకు సంబంధించిన 19 సంఘటనలలో కనీసం 14 బెదిరింపులకు సంబంధించిన 17 సంఘటనలలో 12 తమ వృత్తిపరమైన పని చేస్తున్న జర్నలిస్టులపైనే నమోదు చేయబడ్డాయి. తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరాం తనపై తప్పుడు సమాచారం ప్రచురిస్తే విలేకరులను రైలు పట్టాలపై నిద్రపోయేలా చేస్తానని జారీ చేసిన బెదిరింపు, జర్నలిస్టుల పట్ల ఎన్నికైన ప్రతినిధుల తిరస్కార వైఖరిని సూచిస్తుంది.

స్థానిక అవినీతి, దుష్పరిపాలన చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వారి కథనాలకు గ్రామీణ జిల్లాల్లో పనిచేసే జర్నలిస్టులు ప్రత్యక్ష భౌతిక దాడుల భారాన్ని భరించారు. పోలీసులు తరచూ హత్యకు వారి పాత్రికేయ పని కాకుండా ఇతర ఉద్దేశాలను ఆపాదించారు. ఇది వారి సహచరుల నుండి వచ్చిన ప్రతిఘటన మాత్రమే పోలీసు దర్యాప్తును బలవంతం చేసింది. ఉదాహరణకు, జర్నలిస్ట్ ముఖేష్ మృతదేహం

చంద్రకర్ సెప్టిక్ ట్యాంక్‌లో కనుగొనబడ్డాడు, అతని సహచరులు ప్రాంగణాన్ని క్షుణ్ణంగా శోధించాలని పట్టుబట్టిన తర్వాత మాత్రమే. మరొక సందర్భంలో, ఢిల్లీ ఉత్తరాఖండ్ లైవ్ అనే యూట్యూబ్ ఛానల్‌ను నడిపిన రాజీవ్ ప్రతాప్ మృతదేహం భాగీరథి నదిలో కనుగొనబడింది అతని కారు స్థానిక ఆసుపత్రిలో మద్యం సేవించడంపై వీడియోను ప్రసారం చేసిన కొన్ని రోజుల తర్వాత నదిలోకి దూసుకెళ్లింది. ప్రతాప్ తాగి ఉన్నాడని నదిలోకి పారిపోయాడని పోలీసులు పేర్కొన్నారు.

కాశ్మీర్‌కు చెందిన ఇర్ఫాన్ మెహరాజ్ జార్ఖండ్‌కు చెందిన రూపేష్ కుమార్ అనే ఇద్దరు జర్నలిస్టులు, వరుసగా మార్చి 2023 జూలై 2022 నుండి కఠినమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం, 1967 కింద అభియోగాలు మోపబడి జైలులో మగ్గుతున్నారు. మీడియా వ్యక్తులపై దాడులతో పాటు, భావప్రకటనా స్వేచ్ఛ హక్కును వినియోగించుకుంటున్న పౌరులపై జరిగిన దాడులలో, పూణేలో పాలస్తీనా అనుకూల నిరసనకారులపై హిందుత్వ మూకలు దాడి చేయడం ఢిల్లీలో పీపుల్స్ ట్రిబ్యునల్ విలేకరుల సమావేశాన్ని అడ్డుకోవడం, అలాగే తమిళనాడులోని తిరునల్వేలిలో అక్రమ ఖనిజ తవ్వకాలపై పీపుల్స్ ట్రిబ్యునల్ విచారణ సందర్భంగా

న్యాయవాది పౌర హక్కుల కార్యకర్త వి సురేష్‌పై మైనింగ్ మాఫియా దాడి చేయడం వంటివి ఉన్నాయి.

ఏప్రిల్‌లో కొత్త క్రిమినల్ కోడ్‌లు నోటిఫై అయిన ఏడాది లోపే, వలసవాద కాలం నాటి దేశద్రోహ చట్టం కొత్త రూపంలో తిరిగి వచ్చింది. వ్యంగ్య రచయితలు నేహా సింగ్ రాథోడ్, మాద్రి కకోటి (అలియాస్ డాక్టర్ మెడుసా) షమిత యాదవ్ (అలియాస్ రాంటింగ్ గోలా)పై పహల్గామ్ దాడికి సంబంధించి పరిపాలనా గూఢచార వైఫల్యాలను ప్రశ్నిస్తూ ఆన్‌లైన్‌లో చేసిన పోస్ట్‌ల కోసం దేశద్రోహం అభియోగాలు మోపబడ్డాయి. డిసెంబర్ 5న, మరింత సానుకూల వైఖరికి భిన్నంగా, అలహాబాద్ హైకోర్టు రాథోడ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది, ఆమె ట్వీట్లు అగౌరవంగా ఉన్నాయని విచారణకు ముందు ఎలాంటి రక్షణకు అర్హత లేదని పేర్కొంది.

ఆగస్టులో, పహల్గామ్ దాడి నేపథ్యంలో 'ది వైర్'లో కనీసం 12 మంది కాలమిస్టులు రాసిన వ్యాసాలను ఉటంకిస్తూ, అస్సాం పోలీసులు 'ది వైర్' వ్యవస్థాపక సంపాదకుడు సిద్ధార్థ్ వరదరాజన్, కన్సల్టింగ్ ఎడిటర్ కరణ్ థపర్, సత్యపాల్ మాలిక్ (జమ్మూ కాశ్మీర్ మేఘాలయ మాజీ గవర్నర్, ఆ నెల ప్రారంభంలో మరణించారు), నజం సేథీ (జర్నలిస్ట్ పాకిస్తాన్‌లో పంజాబ్ మాజీ తాత్కాలిక ముఖ్యమంత్రి), అశుతోష్ భరద్వాజ్ (ది వైర్ హిందీ సంపాదకుడు)పై దేశద్రోహం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

ఆగస్టులో, జర్నలిస్ట్ అభిసార్ శర్మపై అతని యూట్యూబ్ షో కోసం అస్సాం పోలీసులు దేశద్రోహం అభియోగాలు మోపారు. తన ట్వీట్‌లో, శర్మ తనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ పూర్తిగా నిరాధారమైనది అని పేర్కొన్నారు. అస్సాం ప్రభుత్వం మహాబల్ సిమెంట్‌కు ఇచ్చిన వివాదాస్పద భూ ఒప్పందంపై ఒక అస్సాం న్యాయమూర్తి చేసిన ప్రకటనను తాను ప్రస్తావించానని, అలాగే ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ మతతత్వ రాజకీయాలను వాస్తవాలతో – అతని సొంత ప్రకటన ఆధారంగా – హైలైట్ చేశానని తెలిపారు. మార్చిలో, స్టాండ్-అప్ కమెడియన్ కునాల్ కమ్రా ముంబైలోని ఒక కామెడీ క్లబ్ వేదికపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గురించి చేసిన జోక్‌కు సంబంధించి ఆ వేదికపై విధ్వంసం జరిగింది. కమ్రాపై క్రిమినల్ పరువు నష్టం కేసు నమోదు చేసి, అతని అరెస్టుకు సమన్లు జారీ చేశారు. ఏప్రిల్‌లో బాంబే హైకోర్టు అతనికి అరెస్టు నుండి రక్షణ కల్పించింది, కానీ జూన్‌లో, మహారాష్ట్ర శాసన మండలి అతనిపై హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ఆమోదించింది.

హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన మరో సందర్భంలో ఎన్‌సిపి (అజిత్ పవార్) ఎమ్మెల్సీ అమోల్ మిత్కారీని పరువు తీశారనే ఆరోపణలపై నలుగురు జర్నలిస్టులు గణేష్ సోనోనే, హర్షదా సోనోనే, అమోల్ నందూర్కర్, సతీష్ దేశ్‌ముఖ్, యూట్యూబ్ ఛానెల్ సత్య లధా సంపాదకుడు, స్థానిక కాంగ్రెస్ కార్యకర్త అంకుష్ గవాండేకు ఐదు రోజుల జైలు శిక్ష విధించాలని మహారాష్ట్ర శాసన మండలి హక్కుల కమిటీ సిఫార్సు చేసింది. దేశ్‌ముఖ్ క్షమాపణ చెప్పిన తర్వాత అతన్ని విడిచిపెట్టారు. అయితే, సత్య లధా యూట్యూబ్ ఛానెల్‌కు సంబంధించిన నివేదికను తొలగించారు.

### సెన్సార్‌షిప్: రహస్య సంస్థాగత నియంత్రణ, అదృశ్య హస్తం

భారతదేశంలో సెన్సార్‌షిప్ చాలా కాలంగా కొత్త సాధారణ విషయంగా మారింది. సీనియర్ జర్నలిస్ట్ గిరిజేష్ వశిష్ఠ నడిపే నాకింగ్ న్యూస్ వంటి వార్తా నివేదికలు, యూట్యూబ్ న్యూస్ ఛానెళ్లను తొలగించారు. నవంబర్ 2025లో, దేశానికి వ్యతిరేకమైన కార్యకలాపాలపై విచారణ జరిపేందుకు జమ్మూ కాశ్మీర్ పోలీసుల రాష్ట్ర దర్యాప్తు సంస్థ (ఎస్ఐఏ) జమ్మూలోని కాశ్మీర్ టైమ్స్ కార్యాలయాలపై దాడి చేసింది.

1954లో స్థాపించబడిన కాశ్మీర్ టైమ్స్ ఒక ప్రకటనలో, ఇది అధికారానికి నిజం చెప్పడానికి సిద్ధంగా ఉన్న కొన్ని స్వతంత్ర సంస్థలలో ఒకదానిని మౌనంగా ఉంచడానికి చేసిన మరో ప్రయత్నమని పేర్కొంది. ఒక పరిశోధనాత్మక వార్తా పోర్టల్ అయిన ది రిపోర్టర్స్ కలెక్టివ్, తమ లాభాపేక్ష లేని, పన్ను మినహాయింపు హోదాను ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమనే కారణంతో రద్దు చేయడాన్ని ఎదుర్కొంది. ప్రస్తుతం సవాలులో ఉన్న ఈ నిర్ణయం, దాని ఆర్థిక బలాన్ని దెబ్బతీసి, దాని పనిని పరిమితం చేసింది.

దాదాపు ప్రతి రంగంలోనూ సెన్సార్‌షిప్ తీవ్రతరం కాగా, ఈ సంవత్సరం కొత్త రకాల సంస్థాగత నియంత్రణ యంత్రాంగాలు ఆవిష్కరించబడ్డాయి. అనేక రాష్ట్ర ఏజెన్సీలు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక పోలీసులకు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు తొలగింపు నోటీసులు జారీ చేసే అధికారం కల్పించిన సహయోగ్ పోర్టల్, అనేక ఖాతాలను నిరోధించింది. మే 8న, ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ దాడి నేపథ్యంలో, ఎక్స్ గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ టీమ్, ఎటువంటి సాక్ష్యం లేదా సమర్థన లేకుండా లేదా భారతదేశంలో ఏ పోస్ట్‌లు చట్టాన్ని ఉల్లంఘించాయో చెప్పకుండానే, ప్లాట్‌ఫారమ్ 8000కు పైగా ఖాతాలను నిరోధించాల్సి వచ్చిందని ప్రకటించింది.

ది వైర్, మక్తూబ్ మీడియా అనే వార్తా పోర్టల్స్, కాశ్మీర్ టైమ్స్ సంపాదకురాలు అనురాధ భాసిన్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ డిప్యూటీ ఎడిటర్ ముజమ్మిల్ జలీల్, రాజకీయ కంటెంట్ సృష్టికర్త అర్పిత శర్మ, రాయిటర్స్, ఇతరుల 'ఎక్స్' ఖాతాలను భారతదేశంలో నిలిపివేశారు.

సెప్టెంబర్ 24, 2025న కర్ణాటక హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ పోర్టల్‌కు వ్యతిరేకంగా ఎక్స్ చేసిన సవాలును తిరస్కరించింది. తన 351 పేజీల తీర్పులో, కోర్టు సహయోగ్ పోర్టల్‌ను ప్రజా ప్రయోజన సాధనంగా సమర్థించింది. ఆన్‌లైన్ భావప్రకటన పరిమితులకు లోబడి ఉంటుంది అని పునరుద్ఘాటించింది.

అల్ జజీరా దాఖలు చేసిన ఒక ఆర్‌టిఐ ప్రకారం, భారత ప్రభుత్వ అధికారులు భారతదేశంలో 3,465 యూఆర్ఎల్‌లను తొలగించాలని కోరారు, అక్టోబర్ 2024–జూన్ 2025 మధ్య 294 తొలగింపులు జరిగాయి. అక్టోబర్–డిసెంబర్ 2024 మధ్య 25 నోటీసులు, 87

ఖాతాలు, జనవరి నుండి జూన్ 2025 వరకు 269 తొలగింపులు, 3,276 ఖాతాలు.

అధికార కారిడార్లలో చాలా కాలంగా గుసగుసలాడుతున్న మీడియా సంస్థల స్వీయ-సెన్సార్‌షిప్, వార్తల ఎజెండాను నిర్ణయించడానికి ప్రభుత్వ అధికారుల అనధికారిక ఆదేశాలు కూడా ఈ సంవత్సరం నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాయి. ప్రధానమంత్రి కమ్యూనికేషన్ వ్యూహాన్ని నడిపిస్తున్నారని విస్తృతంగా నమ్ముతున్న మోడీ స్పెషల్ డ్యూటీ అధికారి హిరేన్ జోషిని తన పదవి నుండి తొలగించారనే ఆరోపణలతో, మీడియా సంస్థలకు ఆయన రోజువారీ కాల్స్‌పై అనేక నివేదికలు వచ్చాయి, వాటిలో ది ప్రింట్ న్యూస్ పోర్టల్‌లో ఈ అంశంపై వచ్చిన నివేదికను రహస్యంగా తొలగించడం కూడా ఉంది.

చట్ట అమలు సంస్థలు మౌఖిక సమన్లు లేదా "స్నేహపూర్వక" కాల్స్ ద్వారా మీడియా సంస్థలను బెదిరించడానికి ఉపయోగించే అనధికారిక పద్ధతులకు ఇప్పటివరకు అధికారిక ధృవీకరణ లేదు. జర్నలిస్టులు కూడా ఈ ప్రయత్నాలను బహిర్గతం చేయడానికి జాగ్రత్తగా ఉన్నారు, వారి మీడియా సంస్థల నుండి బలమైన మద్దతు ఉంటే తప్ప. తాజా సందర్భంలో, డిసెంబర్ 17, 2025న జమ్మూ కాశ్మీర్ పోలీసులు వారి కరస్పాండెంట్ జెహంగీర్ అలీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడాన్ని ఖండిస్తూ వార్తా సైట్ ది వైర్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ సమయంలో కిష్త్వార్‌లోని రాట్లే జల విద్యుత్ ప్రాజెక్టులో బంధుప్రీతి, అవినీతి ఆరోపణలపై అలీ దర్యాప్తు నివేదికను రూపొందించే పనిలో ఉన్నారు.

అస్సాంలో బహిష్కరణ డ్రైవ్ ద్వారా లక్ష్యంగా చేసుకున్న ముస్లిం సమాజం దుస్థితిపై 'నీడెడ్ ఎ పొలిటికల్ కాథర్సిస్' అనే తన వ్యాసం ప్రచురణకు నిరాకరించబడినందున అస్సాం ట్రిబ్యూన్‌లో తన కాలమ్‌ను ఆపివేసినట్లు సీనియర్ జర్నలిస్ట్ ఎడిటర్ ప్యాట్రిసియా ముఖిమ్ తన ఫేస్‌బుక్ ఖాతాలో ఒక పోస్ట్‌లో ప్రకటించారు.

గ్యాగ్ ఆర్డర్లు, కార్పొరేట్ కందరాలు

అపూర్వమైన చర్యలో, పెద్ద కంపెనీలు, ప్రభుత్వం రెండూ మాజీ ప్రయోజనాలను కాపాడటానికి చేతులు కలిపాయి. సెప్టెంబర్ 16, 2025న కార్పొరేట్ దిగ్గజం అదానీ ఢిల్లీ సివిల్ కోర్టు తొమ్మిది మంది జర్నలిస్టులు, వార్తా వేదికలు (జర్నలిస్టులు పరంజోయ్ గుహ ఠాకుర్తా, రవి నాయర్, న్యూస్‌లాండ్రీ, ది వైర్ వంటి వార్తా వేదికలు) అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌పై పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను ప్రచురించకుండా నిషేధిస్తూ ఎక్స్-పార్టీ ఇంజక్షన్ జారీ చేసింది.

ప్రముఖ వార్తా సంస్థలు, వ్యాఖ్యాతల నుండి 138 యూట్యూబ్ వీడియోలు, 80 కి పైగా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లను వెంటనే తొలగించాలని కోర్టు ఆదేశించింది. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వెంటనే తొలగింపు నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 18న, ఢిల్లీ దిగువ కోర్టు ఈ ఉత్తర్వును తొలగించింది, ఇది నిలకడలేనిదని పేర్కొంది.

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన అనంత్ అంబానీ నిర్వహిస్తున్న వంటారా జూకు సంబంధించిన మరొక పరిణామంలో, ప్రైవేట్ జూ ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న జంతువులను కొనుగోలు చేసిన విధానం కవరేజీని నిరోధించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి, వాటిలో చాలా అంతరించిపోతున్న జాతులు. మే నెలలో, ఢిల్లీ హైకోర్టు 19 మే 2025న హిమాల్ సౌతాసియన్ దాని ఎడిటర్‌పై గ్రీన్స్ జూలాజికల్, రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ రాధే కృష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్ట్, వంటారాలోని కొన్ని ప్రాంతాలు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను కొట్టివేసింది. మార్చి 2024లో హిమాల్ వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన వన్యప్రాణుల ప్రాజెక్టుపై దర్యాప్తు కథనాన్ని తొలగించాలని న్యాయపరమైన ఆదేశాన్ని హిమాల్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని తరువాతి వారు ఆరోపించారు.

కానీ ఆ కథనాన్ని తొలగించాలని హిమాల్‌కు వ్యతిరేకంగా కోర్టు జారీ చేసిన న్యాయపరమైన ఆదేశం లేదా ఆదేశం లేదని ధిక్కార సమస్య తలెత్తలేదని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. అదే విధంగా, ఒక నకిలీ న్యాయ సంస్థ ఒక ప్రసిద్ధ న్యాయవాది గుర్తింపును కూడా ఉపయోగించుకుందని స్వతంత్ర, విమర్శనాత్మక జర్నలిస్టులను, మీడియా సంస్థలను అడ్డుకోవడానికి ప్రయత్నించిందని ఒక వెల్లడి బయటపడింది. అయితే, మీడియా సంస్థలు సురక్షితంగా నటించడం కొనసాగించాయి. వంటారాపై వారి కథనాలను తొలగించాయి.

ధర్మస్థల సామూహిక ఖననం కేసు వంటి వివిధ కేసులపై సామూహిక ఆంక్షలు విధించాలని మీడియా కవరేజీపై గ్యాగ్ ఆదేశాలు కోరాయి, ఈ కేసులో కర్ణాటక దిగువ కోర్టు 8800 వార్తల లింక్‌లను తొలగించాలని ఆదేశించింది. 338 మంది ప్రతివాదులు కేసుకు సంబంధించిన ఏవైనా విచారణలను ప్రచురించకుండా నిరోధించింది. ఆ తర్వాత కర్ణాటక హైకోర్టు ఈ ఉత్తర్వును కొట్టివేసింది.

**విద్యా స్వయంప్రతిపత్తిని అణిచివేయడం**

విద్యా రంగంలో కనీసం 16 తీవ్రమైన సెన్సార్‌షిప్ సంఘటనలతో, విశ్వవిద్యాలయ పోర్టల్‌లలో స్వేచ్ఛా విచారణకు వాతావరణం ఉక్కిరిబిక్కిరి చేయబడింది. విద్యార్థుల నిరసనలు నేరంగా పరిగణించబడినప్పటికీ, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లు అధ్యాపకులను అధికార బిజెపి మెజారిటీ రాజకీయ భావజాలంతో జతకట్టాలని బహిరంగ సూచనలు చేశారు. నెహ్రూవియన్ ఏకాభిప్రాయను ముందుకు తెస్తున్న ప్రచారకులు అని పిలవబడే వారి చరిత్ర బోధనపై దాడులు పాఠ్యాంశాలను మార్చడానికి ప్రయత్నించారు. ఫ్రీ టు థింక్ నివేదిక ఆఫ్ ది స్కాలర్స్ ఎట్ రిస్క్ అకాడెమిక్ ఫ్రీడమ్ మానిటరింగ్ ప్రాజెక్ట్, 2025, పేర్కొన్నట్లుగా, కుడి-వింగ్ భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, దేశ ఉన్నత విద్యా వ్యవస్థపై తన అధికారాన్ని విస్తరించడానికి చర్యలు తీసుకుంది, విశ్వవిద్యాలయ స్వయంప్రతిపత్తిని దెబ్బతీసింది. అనుమతులు నిరాకరించబడ్డాయి లేదా విద్యా సమావేశాలు రద్దు చేయబడ్డాయి. కఠినమైన నిబంధనలు ముందస్తు అనుమతి లేకుండా జాతీయ లేదా అంతర్జాతీయ సెమినార్‌లను నిర్వహించడానికి, మాట్లాడటానికి లేదా హాజరు కావడానికి విద్యావేత్తల స్వేచ్ఛను నియంత్రించాయి.

గత సంవత్సరాల్లో మాదిరిగానే, భారతదేశానికి వెళ్లడానికి వీసాలు పొందడంలో సందర్శక విద్యావేత్తలకు ఇబ్బందిగా మారింది. వారు అక్కడికి చేరుకున్నప్పుడు, వారు దేశంలో దిగగానే బహిష్కరించబడ్డారు. అక్టోబర్‌లో, ఖఖకి చెందిన ఫ్రాన్సిస్కా ఓర్సిని, హిందీపై తన పండిత కృషికి ప్రసిద్ధి చెందారు. స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (ూూూూ)లో ప్రొఫెసర్ ఎమెరిటాను ఎటువంటి కారణం లేకుండానే బహిష్కరించారు.

విద్యావేత్త నితాషా కౌల్ భారత వ్యతిరేక కార్యకలాపాలకుు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ భారత ప్రభుత్వం ఆమె ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా హోదాను రద్దు చేసింది. కాశ్మీరీ పండిట్ కూడా అయిన కౌల్, 2019లో కాశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘనపై ఖూ హౌస్ కమిటీ ఆన్ ఫారిన్ అఫైర్స్‌లో భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చారు. ఫిబ్రవరి 2024లో బెంగళూరు విమానాశ్రయం నుండి బహిష్కరించబడ్డారు. నవంబర్‌లో, ఆమె తన హోదా రద్దును సవాలు చేసింది.

కాశ్మీర్‌లో, ఆగస్టులో అపూర్వమైన క్రమంలో, జమ్మూ కాశ్మీర్ హోం శాఖ కాశ్మీర్ చరిత్ర, రాజకీయాలపై నూరాని, క్రిస్టోఫర్ స్నెడ్డెన్, అంగనా ఛటర్జీ, రచయిత్రి అరుంధతి రాయ్, కార్యకర్తలు, న్యాయవాదులు వంటి గౌరవనీయ పండితులు రాసిన 25 పండిత పుస్తకాలను నిషేధించింది. తదనంతరం, కాశ్మీర్ పోలీసులు పుస్తక దుకాణాలపై దాడి చేసి ఇస్లాం పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు.

వాణిజ్య విద్యా ప్రచురణకర్తలకు కాపీరైట్ రక్షణ ప్రత్యేక హక్కును సూచించే మరో పరిణామంలో పరిశోధకులు, విద్యార్థులు ఈ చర్య సమాచారానికి ఉచిత సరసమైన ప్రాప్యతను దెబ్బతీస్తుందని ప్రయత్నించినప్పటికీ ఢిల్లీ హైకోర్టు ఆగస్టు 2025లో ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా షాడో లైబ్రరీ సైట్‌లు సై-హబ్, సై-నెట్‌లను నిషేధించింది,

**సినిమా సెన్సార్‌షిప్: అసంబద్ధం నుండి హాస్యాస్పదం వరకు**

సెన్సార్‌షిప్ సాధనంగా ధృవీకరణను అడ్డూ అదుపు లేకుండా ఉపయోగించడం, అసంబద్ధం నుండి హాస్యాస్పద స్థాయికి దిగజారింది. డిసెంబర్ 2025లో, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, కేరళ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో 19 చిత్రాలను ప్రదర్శించడానికి అనుమతి నిరాకరించింది, అందులో వందేళ్ల క్రితం నిర్మించిన క్లాసిక్ చిత్రం 'బాటిల్‌షిప్ పోటెమ్కిన్' కూడా ఉంది. అంతకుముందు, హిందుత్వ మూకల ప్రతిచర్యకు భయపడి, ధృవీకరణ అధికారులు సినిమా టైటిల్స్‌లో బీఫ్ (దీనికి గోవధతో సంబంధం లేనప్పటికీ) లేదా జానకి (హిందూ దేవుడైన రాముని భార్య సీతకు మరో పేరు అయిన జానకి అనే అత్యాచార బాధితురాలి కథ) అనే పదాలను ఉపయోగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కీలక సన్నివేశాలలో కోతలు విధించిన తర్వాతే ధృవీకరణ పత్రం మంజూరు చేశారు.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా విధించిన లాక్‌డౌన్ సమయంలో నడుచుకుంటూ ఇంటికి వెళ్లాలని నిర్ణయించుకున్న ఇద్దరు స్నేహితుల మధ్య హృద్యమైన సంబంధంపై దర్శకుడు నీరజ్ ఘైవాన్ రూపొందించిన హోమ్‌బౌండ్ చిత్రానికి 11 కోతలు విధించిన తర్వాతే ధృవీకరణ లభించింది.

అనేక మంది చిత్రనిర్మాతలు ఈ కోతలకు లొంగిపోగా, విస్తృతమైన కోతల (120కి పైగా) ఆదేశాలు, ధృవీకరణ మంజూరులో విపరీతమైన జాప్యం, మానవ హక్కుల కార్యకర్త జస్వంత్ సింగ్ ఖల్రా జీవితం ఆధారంగా రూపొందిన, గాయకుడు-నటుడు దిల్జిత్ దోసాంజ్ నటించిన 'పంజాబ్ 65' వంటి చిత్రాల విడుదలను వాస్తవంగా నిషేధించాయి. అదృశ్య ఒత్తిళ్ల కారణంగా, ఈ ఇంటర్వ్యూలో చిత్రనిర్మాత హనీ ట్రెహాన్ చెప్పినట్లుగా, సీబీఎఫ్‌సీని సవాలు చేస్తూ న్యాయపోరాటం చేయడం అసాధ్యమని తేలింది. బ్రిటీష్ చిత్రనిర్మాత సంధ్యా సూరి రూపొందించిన, అవార్డులు గెలుచుకున్న అంతర్జాతీయంగా నిర్మితమైన 'సంతోష్' చిత్రం, గత సంవత్సరం యూకే తరపున ఆస్కార్ అవార్డులకు అధికారికంగా పంపబడినప్పటికీ, సీబీఎఫ్‌సీ సర్టిఫికేట్ నిరాకరించబడటంతో భారతదేశంలో విడుదల కాలేదు. ఈ చిత్రం ఒక దళిత బాలికపై అత్యాచారం, హత్య, ఆ నేరానికి పాల్పడిన శక్తివంతమైన వ్యక్తులను పోలీసులు కప్పిపుచ్చడం వంటి విషయాలతో రూపొందింది.

సీనియర్ సినీ విమర్శకురాలు ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా సంపాదకురాలు అనుపమ చోప్రా 'ధురందర్' చిత్రంపై చేసిన వీడియో సమీక్షపై ట్రోల్స్ హిందీ చిత్ర పరిశ్రమకు చెందిన కొందరు నటుల నుండి వ్యతిరేకత, దూషణలు రావడంతో దానిని ప్రైవేట్‌గా మార్చడంతో ఈ అదృశ్య హస్తం మరోసారి బయటపడింది. ఫిబ్రవరిలో, ఒక పాడ్‌కాస్ట్‌లో లైంగికంగా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు అశ్లీలత ఆరోపణలు ఎదుర్కొన్న యూట్యూబర్ రణవీర్ అల్లాబాదియాను సోషల్ మీడియాలో ఎలాంటి కంటెంట్‌ను పోస్ట్ చేయకుండా నిరోధించారు. 2017 నుండి 2025 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నిర్ణయాలను నమోదు చేసిన ఓపెన్-సోర్స్ డేటాబేస్ అయిన జదీఖీజ వాచ్, గత ఏడు సంవత్సరాలలో దాదాపు 20,000 చిత్రాలకు చేసిన 100,000 కంటే ఎక్కువ కోతలకు సంబంధించిన తన డాక్యుమెంటేషన్‌ను విడుదల చేసినప్పుడు, జదీఖీజ త్వరగా తన ఇ-సినీప్రమాణ్ పోర్టల్‌ను అప్‌డేట్ చేసి, సినిమా ధృవీకరణ వివరాలు, కోతల జాబితాలకు ప్రజల ప్రాప్యతను పరిమితం చేసింది.

సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి, గోప్యతను రక్షంచడానికి అధిక నియంత్రణ

డేటా రక్షణ పేరుతో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం - 2023 వంటి చట్టాలను తీసుకురావడం స్వతంత్ర వార్తల సేకరణ సమాచారానికి మరణశాసనం పలికింది. నవంబర్ 2025లో నోటిఫై చేయబడిన ఈ చట్టం నియమాలు, రిపోర్టర్లు, మీడియా సంస్థలను డేటా ఫిడ్యూషియరీలుగా వర్గీకరించాయి, అయితే ఆ చట్టంలోని సెక్షన్ 8(1)(య)కి కీలకమైన సవరణ ప్రజా ప్రయోజనంలో మినహాయింపు నిబంధనను తొలగించింది. ఈ నియమాలను కలిపితే, మూల గోప్యతకు ముప్పు వాటిల్లుతుంది. వార్తల

సేకరణకు అసాధ్యమైన సమ్మతి అవసరాలను విధిస్తుంది. చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానాలు రూ. 250 కోట్ల వరకు ఉండవచ్చు.

ఇండియా ఫౌండేషన్ నిర్బంధ నిబంధనలకు వ్యతిరేకంగా బలమైన ప్రకటన విడుదల చేసింది, ఈ ఫ్రేమ్‌వర్క్ జర్నలిజాన్ని ప్రమాదంలో పడేస్తుంది. సమాచార హక్కు చట్టాన్ని పలుచన చేయడం ద్వారా భారతదేశ పారదర్శకత పాలనను బలహీనపరుస్తుంది.

అదృశ్య నియంత్రణ హస్తాన్ని నిరంతరం బలోపేతం చేయడానికి ఇతర ప్రయత్నాలు డిసెంబర్ 2025లో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ద్వారా పౌరుల డేటాను చట్టవిరుద్ధంగా బహిర్గతం చేసే వెబ్‌సైట్‌లకు య్యాక్సెస్‌ను నిరోధించడానికి పూచీలకు సలహా రూపంలో వచ్చాయి.

ముఖ్యంగా, ఈ సర్వీస్ ప్రొవైడర్లు వినియోగదారు సమాచారాన్ని లాగ్ చేయరు. దర్యాప్తు సంస్థలతో పంచుకోవడానికి వినియోగదారు డేటాను నిల్వ చేయాలనే ఆదేశాల తర్వాత అనేక అగ్ర పూచీలు భారతదేశం నుండి భౌతిక సర్వర్‌లను తొలగించాయి. అధికారుల అభ్యర్థన మేరకు. 2025 ఏప్రిల్-మే నెలల్లో, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత ఃఆపరేషన్ సిందూర్ః తర్వాత పాకిస్తాన్‌తో సరిహద్దు ఉద్రిక్తతల మధ్య, వీవత్ +శీశీస్త్రీవ ్రాశ్రీఖఎ క్శీతీవ నుండి 3,000 కి పైగా యాప్‌లను తొలగించాలని ఆదేశించింది. ఈ విస్తృత నిషేధం పూచీలు, మతపరమైన యాప్‌లు, స్ట్రీమింగ్ సేవలు, ూ× సాధనాలు, కాలిక్యులేటర్‌ల వంటి యుటిలిటీలను కూడా లక్ష్యంగా చేసుకుంది.

ప్రజా ప్రయోజనం దృష్ట్యా గోప్యతా హక్కులు, సమాచార హక్కు మధ్యంతర వివాదాలు కొనసాగాయి.

సెలబ్రిటీలకు అనుకూలంగా ప్రకటనల మధ్యంతర నిషేధాలు వ్యక్తిత్వ హక్కులను పునరుద్ఘాటించాయి, కానీ సెలబ్రిటీ/ప్రచార హక్కులపై అతిగా ప్రాధాన్యత ఇవ్వడం రాజ్యాంగబద్ధంగా రక్షించబడిన వ్యక్తీకరణ రూపాలను ఉల్లంఘించలేదనే భయాలు ఉన్నాయి.

**న్యాయవ్యవస్థలో లోపాలు**

వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి చివరి కోటగా పరిగణించబడే న్యాయవ్యవస్థ, పౌరులకు ఇచ్చే రక్షణలలో అస్థిరంగా ఉంది. కొన్ని ఆదేశాలు భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థించాయి, జస్టిస్ అభయ్ ఓకా, ఉజ్వల్ భుయాన్ సుప్రీంకోర్టు తీర్పులో వలె, ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢిపై సమాజాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించే ఉర్దూ కవితను పఠించినందుకు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేసింది, కోర్టులు కవిత్వం, నాటకాలు, సినిమాలు, స్టాండ్-అప్ కామెడీ, వ్యంగ్యం, కళతో సహా రంగస్థల ప్రదర్శనలనుc రక్షించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంది, ఎందుకంటే అవి మానవుల జీవితాలను మరింత అర్థవంతం చేస్తాయి.

కానీ మరొక ఉత్తర్వులో, అశోక విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అలీ ఖాన్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ మహమ్మద్, జస్టిస్ సూర్యకాంత్, ఎన్ సింగ్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం మహమ్మద్ పోస్ట్‌ల వెనుక ఉన్న దాచిన అర్థాన్ని అర్థం చేసుకోవడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (ూ×ు) ఆదేశించింది. ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడకుండా ప్రొఫెసర్‌ను అడ్డుకునే బెయిల్ షరతులను విధించింది.

థగ్ లైఫ్ సినిమా విడుదలను కర్ణాటక హైకోర్టు నిలిపివేసి, కన్నడ భాషను కించపరిచినందుకు నటుడు కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన సందర్భంలో, న్యాయవ్యవస్థలోని కొన్ని విభాగాలు మరింత పితృస్వామ్య వైఖరిని ప్రదర్శించినట్లయితే, సుప్రీంకోర్టు జదీఖీజ అనుమతి పొందిన సినిమా విడుదలకు ఆదేశించాల్సి వచ్చింది. హైకోర్టు విచారించాల్సిన లేదా క్షమాపణ కోరాల్సిన పని లేదుc అని పేర్కొంది.

నియంత్రణ విధానాలు: త్వరలో మరిన్ని సెన్సార్‌షిప్

డిసెంబర్‌లో, టెలికమ్యూనికేషన్స్ విభాగం (ఐశీ) సైబర్ మోసాన్ని నిరోధించడానికి బ్యాంకింగ్, ఖూ×లో ఇప్పటికే ఉపయోగంలో ఉన్న నిరంతర ూ×వీ-పరికర బైండింగ్‌ను తప్పనిసరి చేస్తూ ఒక ఆదేశాన్ని జారీ చేసింది, ఇది ఔష్టఫ్రాజూజూ, టెలిగ్రామ్, సిగ్నల్ వంటి కమ్యూనికేషన్ యాప్ ఆధారిత మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు తప్పనిసరి. నిరంతర య్యాక్సెస్‌ను నిర్ధారించడానికి వినియోగదారు ఐడెంటిఫైయర్‌గా మొబైల్ నంబర్‌ను తప్పనిసరి చేయడం, గోప్యత, పెరిగిన నిఘా గురించి ఆందోళనలను లేవనెత్తింది.

సంచార్ సాథీ యాప్‌ను అన్ని మొబైల్ పరికరాల్లో ఇన్‌స్టాల్ చేయడాన్ని తప్పనిసరి చేసే ఆదేశాల ప్రమాదాలను ఇంటర్నెట్ స్వేచ్ఛా కార్యకర్తలు ఎత్తి చూపారు (నిరసనల తర్వాత స్వచ్ఛందంగా చేసిన చర్య).

2021 ఐటీ రూల్స్ (ఇంటర్మీడియరీ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) సవరణ నియమాలు, 2025 కు చేసిన ముసాయిదా సవరణలో, కృత్రిమంగా రూపొందించబడిన సమాచారం కొత్త నిర్వచనాన్ని న్యాయవాదులు ఫ్లాగ్ చేశారు. నవంబర్ 13, 2025 వరకు సంప్రదింపులకు తెరిచి ఉన్న ముసాయిదాలోని విస్తృతమైన, సాధారణ నిబంధనలు, ూ×-ఉత్పత్తి చేసిన అన్ని కంటెంట్‌ను నిరోధించవచ్చు లేదా పరిమితం చేయవచ్చు.


పెద్ద మీడియా యజమానులుగా, సోషల్ మీడియా కథనాలను ప్రభావితం చేసేవారిగా పెద్ద కార్పొరేట్‌ల క్రియాశీల మద్దతుతో, కందరాల స్థితి పెరుగుతున్న నిర్బంధ నియంత్రణ యంత్రాంగాలను నెట్టివేస్తున్నందున, రాబోయే సంవత్సరంలో స్వేచ్ఛగా మాట్లాడే అవకాశాలు మరింత దిగులుగా కనిపిస్తున్నాయి. స్వతంత్ర అసమ్మతి స్వరాలపై అణిచివేతను తీవ్రతరం చేయడం, స్వతంత్ర మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిర్వీర్యం చేయడం సమాచార స్వేచ్ఛా ప్రవాహానికి వాతావరణాన్ని మరింత కలుషితం చేస్తుంది, స్వేచ్ఛగా ఆలోచించే, వ్యక్తీకరించే హక్కును అణచివేస్తుంది.



# జర్నలిస్టుల పెన్షన్‌కు సీఎం హామీ

సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ అందజేసే విషయమే రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు అసోసియేషన్ ఆధ్వర్యంలో జి శ్రీధర్ డాక్టర్ టి.జనార్దన్, ఎం నరేందర్ రెడ్డి కే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పదివేల నుంచి 20వేల దాకా పెన్షన్ ఇస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రికి విన్నవించారు. దేశంలోనే పెద్ద మొత్తంలో 65 లక్షల మందికి సామాజిక పెన్షన్ల కోసం నాలుగు వేల కోట్లు దాకా ఖర్చు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో 300 మంది జర్నలిస్టుల కోసం 75 లక్షలు కేటాయించడం భారం కాబోదని స్పష్టం చేశారు. అలాగే ఆరోగ్య భీమాను రెండు లక్షల నుంచి 10 లక్ష 10 లక్షలకు పెంచాలని, జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ పునరుద్ధరించి జర్నలిస్టుల కుటుంబ సభ్యులను ఆదుకోవాలని కోరారు. ఈ విషయమే ప్రభుత్వ అమలు చేసేందుకు పరిశీలన చేస్తుందని ముఖ్యమంత్రి జర్నలిస్టు నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వెటర్న్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు పివి రవికుమార్, నామా వరదరాజులు, ఎమ్మెస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో సంక్రాంతి సంబరాలు





ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనవరి 13న సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఈ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్షుడు అంబటి శ్యాంసాగర్ అధ్యక్షతన జరిగిన వేడుకలలో సాయి మంగ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్, మార్తా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత యనమల ఈశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రమేష్ కుమార్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని నూతన సంవత్సరంలో ఫెడరేషన్ సభ్యులంతా సమిష్టిగా వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. అధునాతన సాంకేతిక ప్రపంచంతో పోటీ పడాల్సిన ఆవశ్యకత పత్రికలపై ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈశ్వర్ మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని అదే స్పూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఫెడరేషన్ కార్యాచరణకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఫెడరేషన్ నాయకులు కనపర్తి రత్నాకర్ ఆధ్వర్యంలో బ్రాడ్కాస్ జర్నలిస్ట్ అసోసియేషన్ కన్వీనర్‌గా మహా న్యూస్ రిపోర్టర్ శేషం ప్రదీప్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ తెనాలి కార్యదర్శి అచ్యుతా సాంబశివరావు, మాజీ అధ్యక్షులు ఎం రవికుమార్, డి కోటేశ్వరరావు, ఎస్ ఎస్ జహీర్, జి ప్రభాకరరావు, డి రమేష్, షణ్ముఖేశ్వరరావు, బి పున్నయ్య, ఎంజాయ్ వి లక్ష్మణరావు, వి నాయుడు, డి వెంకటేశ్వరరావు, డి నాగరాజు, కరేటి సాంబశివరావు, వి పి శ్రీనివాసరావు, ఎం మల్లేశ్వరరావు, పి మధు, సిహెచ్ మణికుమార్, జె వెంకట సిద్దార్థ కే నాగరాజు వి సుబ్బారావు వి.భూషణం, ఎం తిరుమల, ఈశ్వరరావు, ఎస్ సుభాష్, ఎం శ్రీకాంత్, ఏ సంజయ్‌లు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎపిడబ్ల్యూజెఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరంట్లప్ప తెలిపారు. గూడూరులో సంఘం మండల నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, అక్రిడిటేషన్లను సకాలంలో అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టుల డిమాండ్ల సాధనలో అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గూడూరు మండల సమావేశం అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ గూడూరు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ ఎపిడబ్ల్యూజెఫ్ గూడూరు మండల నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా దౌలత్ఖాన్, గౌరవ అధ్యక్షుడిగా శరత్‌బాబు, కార్యదర్శులుగా కిరణ్‌కుమార్, మహబూబ్ బాషా, అబ్దుల్లా, ఇస్మాయిల్ ఎన్నికయ్యారు. నూతన సభ్యులను రాష్ట్ర, జిల్లా నాయకులు దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కర్నూలు నగర అధ్యక్షుడు ఎం. శివశంకర్, జిల్లా నాయకులు హుసేన్, ప్రసాద్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఫోటో జర్నలిస్ట్ విద్యాసాగర్ హఠాన్మరణం

హిందీ మిలాప్, ఇండియన్ ఎక్స్ ప్రెస్ (బాంబే) లాంటి ప్రముఖ పత్రికలలో పనిచేసిన సీనియర్ ఫోటో జర్నలిస్టు విద్యాసాగర్ ఆకస్మికంగా కన్నుమూశారు. ఫ్రీ లాన్స్ వీడియో జర్నలిస్టుగా పలువురు ప్రముఖుల ఫోటోలను అత్యద్భుతంగా తీసి పలు ప్రశంసలు పొందారు. విద్యాసాగర్ గుండెపోటుతో మరణించారు. విద్యాసాగర్ మృతి నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ శాఖ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# పుంగనూరు జర్నలిస్టు కృష్ణమూర్తి మృతి



అన్నమయ్య జిల్లా పుంగనూరులో సివిఆర్ ఛానల్‌కు విలేకరిగా పనిచేస్తున్న కృష్ణమూర్తి ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు సంతానం. కృష్ణమూర్తి మరణవార్త తెలిసిన వెంటనే పుంగనూరులోని విలేకరులు [illegible] నివాళులర్పించారు. తక్షణ సహాయంగా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సలీం స్థానికంగా పనిచేస్తున్న విలేకరులందరి తోడ్పాటుతో 68వేల రూపాయల మొత్తం సేకరించి ఆయన సతీమణికి అందజేశారు. చిత్తూరు జిల్లా కార్యదర్శి షేక్ సలీం పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు సైఫుల్ల, రాష్ట్ర నాయకులు కడియాల మహేష్, శివశంకర్రాజు, మురళి తదితరులు కృష్ణమూర్తి మృతికి సంతాపం తెలియజేసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.



# శత వసంత పాత్రికేయ స్ఫూర్తి దాసు కృష్ణమూర్తి

**భండారు శ్రీనివాసరావు**

**అయాం ఎ బిగ్ జీరో (187)**

హాయిగా, ఎంచక్కా రాసుకుంటూ, చదువుకుంటూ నిండు నూరేళ్లు జీవించగలిగిన అదృష్టవంతులు అరుదుగా వుంటారు. వారిలో ఒకరు దాసు కృష్ణమూర్తి గారు. వందేళ్ళ చరిత్ర వారి వెనక వుందని అర్ధం.

పదమూడేళ్ల క్రితం నాకు అమెరికా నుంచి ఒక మెయిల్ వచ్చింది. అప్పటికి నేను బెజవాడ గురించి నా బ్లాగులో రాసిన పోస్టు విస్తృత ప్రచారంలో వుంది. ఆ మెయిల్లో ఇలా వుంది.

శ్రీనివాసరావు గారు

నమస్కారం

నేను నా జీవిత జ్ఞాపకాలను అక్షరబద్ధం చేసే పనిలో వున్నాను. పెరుగుతున్న దశలో బెజవాడకు సంబంధించి ఎన్నో ఎన్నెన్నో అనుభవాలు వున్నాయి. మీ బ్లాగులో వాటిని కొంతవరకు చేర్చగలిగితే సంతోషం.

ధన్యవాదాలు

కృష్ణమూర్తి.

అప్పటికి కృష్ణమూర్తి గారు అంటే ఎవరో తెలియదు. ఆ మాటకు వస్తే ఇప్పటికీ వారితో వ్యక్తిగత పరిచయం లేదు. ఆ మెయిల్లో వారు రాసిన మొదటి వాక్యమే నన్ను ఆకట్టుకుంది.

"ఈ లోకంలో మిగిలిన అందరి మాదిరిగానే నా తలితండ్రులను కానీ, పుట్టే ప్రదేశాన్ని కానీ ఎంపిక చేసుకునే అవకాశం నాకు కూడా లేదు. నా పుట్టుక సమయంలో ఆ పరమాత్మ ప్రత్యక్షమై, 'ఇదిగో ఈ వీసా ఇస్తున్నా, తీసుకో, తీసుకుని వెళ్లి అదిగో ఆ భూప్రపంచంలో జీవించు' అన్నాడు. అన్నాడే కానీ ఇన్నాళ్ళు, ఇన్నేళ్ళు అని నాకు చెప్పలేదు. ఆయన మాట ప్రకారం, జులై మాసంలో ఒక రోజు సాయంత్రం వర్షం కురుస్తున్న వేళ, మా తాతగారి ఇరవై ఒక్క గదుల విశాలమైన భవంతిలో మా అమ్మ కడుపున జన్మించి, ఈ పుడమిపై పడ్డాను"

ఇటువంటి రచనా చమత్కారాలతో కృష్ణమూర్తిగారు నాకు ఇంగ్లీష్ లో పంపిన మెయిల్లో బెజవాడ గురించిన అనేక విశేషాలు వున్నాయి. నేను క్షణం ఆలస్యం చేయకుండా వాటిని తెనుగు చేసి నా బ్లాగులో పోస్టు చేయడం మొదలుపెట్టాను. వాటి ద్వారానే వారెవరన్నదీ, వారి వయసు ఎంతన్నదీ మొదలైన వివరాలు తెలిశాయి. ఇంత గౌరవంగా నాకు ఉత్తరం రాసిన పెద్దమనిషి గొప్పతనం అవగతమైన తర్వాత జర్నలిస్టు అనే వాడు ఎంత వినమ్రంగా వుండాలో బోధపడింది.

2025 జులై ఒకటిన దాసు కృష్ణ మూర్తిగారు వందో ఏట అడుగుపెడుతున్నారు.

నూరు వసంతాల పండుగ జరుపుకుంటున్న శుభ సమయంలో వారిని గురించి ఏమని రాయను. అందుకే ఆయన బెజవాడ గురించి నాకు ఏమి చెప్పారో, ఏమి రాశారో వాటి తెలుగు అనువాదాన్ని వారికి తిరిగి పుట్టిన రోజు కానుకగా ఇస్తున్నాను. స్వేచ్ఛగా అనువాదం చేసే అవకాశం ఇచ్చిన దాసు కృష్ణమూర్తి గారికి శతసహస్ర ధన్యవాదాలు.

నాకు రాసిన లేఖలో కృష్ణమూర్తి గారు తనని తాను పరిచయం చేసుకుంటూ, 'నేను అమెరికాలో ఉంటున్నాను. వలస పక్షిని. ఒకచోట కాదు, మూడు ప్రదేశాలకు వలస వెళ్లాను. ముందు బెజవాడ నుంచి హైదరాబాదు. బెజవాడలో 27 ఏళ్ళు. హైదరాబాదులో 29 ఏళ్ళు. రెండోది ఢిల్లీ. అక్కడ 20 ఏళ్ళు. ఇక ముచ్చటగా మూడోది అమెరికా. అదీ ఎప్పుడు. నా డెబ్బయి ఐదో ఏట. నా భార్య గతించిన తర్వాత నా కూతురు తామ్రపర్ణి దగ్గరకు వెళ్ళాను. అప్పటి నుంచి అమెరికాలోనే. ఆ దేశం వెళ్ళడానికి ముందు ఇండియన్ ఎక్స్ ప్రెస్, పేట్రియాట్, టైమ్స్ ఆఫ్ ఇండియా, డెక్కన్ క్రానికల్ ఇలా అనేక ఆంగ్ల పత్రికల్లో, మీదు మిక్కిలి సోవియట్ యూనియన్ వున్న కాలంలో అత్యంత భారీ సర్క్యులేషన్ కలిగిన ప్రావ్దా పత్రికలో కూడా సుదీర్ఘ కాలం పనిచేశాను' అని రాశారు. దీనిని బట్టి ఇక వారి వయస్సును, అనుభవాన్ని అర్ధం చేసుకోవచ్చు.

పోతే, బెజవాడ గురించి దాసు కృష్ణ మూర్తి



## దాసు కృష్ణమూర్తి కన్నుమూత

పేరెన్నిక కన్న పాత్రికేయులు వందోపడిలో అడుగుపెట్టి పూర్తి కాకుండానే కాలధర్మం చెందారు. ఆయన ద టైమ్స్ ఆఫ్ ఇండియా, ద ఇండియన్ ఎక్స్ప్రెస్, ద పేట్రియాట్ వంటి పత్రికల్లో పనిచేసి కీర్తి పొందిన దాసు కృష్ణమూర్తి 99 ఏళ్ల వయసులో 2026 జనవరి 20న న్యూజెర్సీలో కన్నుమూశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం తొలి బ్యాచ్ విద్యార్థిగా మాస్టర్స్ పూర్తి చేశారు. జర్నలిజం విరమణ తర్వాత కుమార్తెతో అమెరికాలో ఉంటున్న కృష్ణమూర్తి ఇటీవల దశాబ్దాల్లో ఎన్నో అనువాదాలు కూడా చేశారు.

గారి ఇంగ్లీష్ మాటలు నా తెలుగులో:

"బెజవాడ నగర సందర్శనను సినిమా హాళ్ళు, హోటళ్ళతో మొదలు పెడదాము.

అప్పట్లో బెజవాడలో రెండంటే రెండే సినిమా హాళ్ళు వుండేవి. ఒకటి మారుతీ సినిమా, రెండోది నాగేశ్వరరావు హాలు.(బహుశా నాగేశ్వరరావు హాలంటే కృష్ణ మూర్తి గారి ఉద్దేశ్యం దుర్గాకళా మందిరం కావచ్చేమో!) ఇది ముప్పయ్యవ దశకంలో మాట. ఈ సినిమా హాళ్ళకు ఆ రోజుల్లోనే సొంత జెనరేటర్లు వుండేవి.

"సాయం సమయాల్లో ఈ సినిమా హాళ్లనుంచి ఎడ్లబండ్లు సినిమా ప్రచారానికి బయలుదేరేవి. వాటిల్లో కొందరు కూర్చుని వాయిద్యాలు వాయిస్తూ వుండేవారు. నలుగురు చుట్టూ చేరగానే సినిమాల తాలూకు కరపత్రాలు పంచుతూ వుండేవారు. ఆ బళ్ళు కనబడగానే వెంట పరిగెత్తుకెళ్ళి ఆ కరపత్రాలు వీలయినన్ని పోగేసుకోవడం మాకు సరదాగా వుండేది. ఎన్ని ఎక్కువ పాంప్లేట్లు పోగేస్తే అంత గొప్ప.

''1937 లో పరిస్థితి కొంత మారింది. నాగేశ్వరరావు గారు ఎడ్లబండి స్థానంలో మోటారు వ్యాను ప్రవేశపెట్టారు. దాన్ని రంగురంగుల సినిమా పోస్టర్లతో అందంగా ఆకర్షణీయంగా అలంకరించేవారు. లౌడ్ స్పీకర్ల ద్వారా సినిమా పాటలు వినిపించేవారు. టంగుటూరి సూర్యకుమారి పాడిన రికార్డులను ప్రత్యేకంగా వేసేవారు. ఇలా సాగే సినిమా ప్రచారం కొన్నాళ్ళ తరువాత కొత్త పుంతలు తొక్కింది. సాలూరు రాజేశ్వరరావు, శ్రీరంజని, రామతిలకం నటించిన 'కృష్ణ లీల' సినిమా విడుదల అయినప్పుడు ఆ సినిమా నిర్మాత – కరపత్రాలను విమానం నుంచి వెదజల్లే ఏర్పాటు చేశారు. నిజంగా ఆ రోజుల్లో అదొక సంచలనం.

"సినిమా నిర్మాతల నడుమ పోటీలు పెరగడం నాకు బాగా గుర్తు. ఒకాయన ద్రౌపది వస్త్రాపహరణం నిర్మిస్తే మరొకరు పోటీగా ద్రౌపదీ మాన సంరక్షణ పేరుతొ మరో సినిమా తీసి విడుదల చేశారు. ఒకరు మాయాబజారు (పాతది) తీస్తే ఆయన ప్రత్యర్ధి శశిరేఖా పరిణయం పేరుతొ అదే కధను తెరకెక్కించారు. అలాగే సినిమాలు ఆడే ధియేటర్ల నడుమ కూడా పోటీ తత్వం వుండేది.

"అప్పటిదాకా పౌరాణిక చిత్రాలదే హవా. రెండో ప్రపంచ యుద్ధానికి కొద్ది ముందు సాంఘిక చిత్రనిర్మాణానికి నిర్మాతలు చొరవ చూపడం మొదలయింది. ముందు భానుమతి, పుష్పవల్లి తో 'వరవిక్రయం' వచ్చింది. తరువాత వైవీ రావు, రామబ్రహ్మం, హెచ్ ఎం రెడ్డి, బీఎన్ రెడ్డి వంటి హేమాహేమీలు రంగ ప్రవేశం చేసి సాంఘిక చిత్ర నిర్మాణాన్ని ముమ్మరం చేశారు. రైతు బిడ్డ, మాలపల్లి,ఇల్లాలు, గృహలక్ష్మి.వందేమాతరం, దేవత వంటి పలు చిత్రాలు ఈ పరంపరలో రూపుదిద్దుకున్నవే. చలనచిత్రాలను పంపిణీ చేసే డిస్ట్రిబ్యూటర్లు అందరికీ బెజవాడలోని గాంధీనగర్ రాజధాని. సినిమాలు మద్రాసులోనో, కొల్హాపూర్, కలకత్తాలలోనో తయారయినా వాటిని విడుదల చేయడానికి అవసరమయిన అన్ని హంగులూ, ఏర్పాట్లు చేయాల్సింది మాత్రం బెజవాడలోనే.

"ఆ రోజుల్లో ఇలా ఇబ్బడిముబ్బడిగా సినిమాలు తీసేవాళ్ళు కాదు. చిత్రానికి చిత్రానికీ నడుమ కనీసం పదిహేనురోజులో, నెల రోజులో వ్యవధానం వుండేట్టు చూసుకునేవారు. సినిమా విడుదలలు లేని ఖాళీ రోజుల్లో ఆ ధియేటర్లలో డ్రామాలు ఆడేవాళ్ళు.

''నలభయ్యవ దశకంలో మరో ధోరణి కనబడింది. తెలుగు సినిమాలు దొరక్కపోతే అరవ చిత్రం వేసేవాళ్ళు. హాలు మధ్యలో అనువాదకుడు నిలబడి కొన్ని డైలాగులను తెలుగులో అనువదించి చెబుతుండేవాడు. ఇంటర్వెల్ సమయంలో సినిమా సాంగ్స్ పేరుతో ఆ సినిమా పాటల పుస్తకాలను అమ్మేవాళ్ళు. వాటికి మంచి గిరాకీ వుండేది.

"బుకింగ్ కౌంటర్ల దగ్గర ఒక వరుసలో నిలబడి టిక్కెట్లు తీసుకునే సంప్రదాయం వుండేది కాదు. కౌంటర్ తెరవగానే అంతా ఒక్కసారిగా మీదపడేవారు. సినిమా టిక్కెట్టు కొనడం అంటే దాదాపు ఒక యుద్ధం చేసినట్టు వుండేది. టిక్కెట్టు తీసుకుని బయటపడేసరికి చొక్కాలు చినిగి పోయేవి. వొళ్ళంతా చెమటలు పట్టి బట్టలు తడిసిపోయేవి.

"సినిమాహాళ్లలో పారిశుధ్యం పూజ్యం అనే చెప్పాలి. ఆ రోజుల్లో నేల క్లాసు అని ఒక తరగతి వుండేది. ఆ క్లాసులో పైన నేల మీద కూర్చున్న వారిలో ఎవరి పిల్లవాడయినా మూత్రం చేస్తే అది కింద దాకా పారుతుండేది. కింది వైపు కూర్చున్న వారి లాగూలు తడిసేవి. మరుగు దొడ్ల సౌకర్యం వుండేది కాదు.

"ఇంటర్వెల్ కాగానే ప్రేక్షకులు ఒక్కమారుగా గుంపులు గుంపులుగా బయటకు వచ్చి సినిమా హాలు గోడల్ని ప్రక్షాళన చేసేవాళ్ళు.

"1939 లో అనుకుంటా బెజవాడలో కొత్తగా రామా టాకీసు వచ్చింది. తరువాత వరుసగా గవర్నర్ పేటలో లక్ష్మీ టాకీసు, వన్ టౌన్‌లో సరస్వతీ మహలు వచ్చాయనుకుంటాను.

"ఇక రెస్టారెంట్ల విషయానికి వస్తే,

"వూళ్ళో దాదాపు అన్నీ శాఖాహార భోజన హోటళ్ళే! బ్రాహ్మణ హోటళ్ళు. చాలావరకు ఉడిపి అయ్యర్లవే. బాగా ప్రాచుర్యం పొందిన వెల్కం హోటల్, మోడరన్ కేఫ్ లాటి హోటళ్ళు కూడా ఉడిపి వారివే. ఒక్క అణా (రూపాయిలో పదహారో వంతు) పెడితే రెండు ఇడ్లీలు, వేడి వేడి సాంబారు, కారప్పొడి, కొబ్బరి చట్నీ, అల్లప్పచ్చడి -- అన్నీ లేదు అనకుండా వడ్డించే వాళ్ళు.

"గవర్నర్ పేటలోని బీసెంటు రోడ్డు దగ్గర మొదలు పెడితే గాంధీనగరం వరకు అన్నీ హోటళ్ళే! మాంసాహారం లభించే హోటళ్ళను మిలిటరీ భోజన హోటళ్ళు అనేవారు. వాటిని ఎక్కువగా కేరళ వాళ్లు నడిపే వాళ్లు. అలాగే, బయట నుంచి బెజవాడకు వచ్చిన వాళ్ల చేతుల్లో కొన్ని వృత్తులు వుండేవి. పాల వ్యాపారం చాలావరకు విజయనగరం నుంచి వచ్చిన వారు చూసుకునేవారు. ఒరిస్సా నుంచి వచ్చిన వారు – పాయిఖానాలు శుభ్రం చేసే పని చూసేవారు. దర్జీ పని, జట్కాలు (గుర్రబ్బండ్లు) ముస్లింల ఇలాకాలో వుండేవి. రాకపోకలకు రిక్షాలే గతి. సైకిల్ రిక్షాలు రాకపూర్వం వాటిని మనుషులు లాగేవారు. సిటీ

బస్సులు వుండేవి కావు. కాకపోతే, బెజవాడ, ఏలూరు, బందరు, గుడివాడల మధ్య బస్సులు తిరిగేవి. ఆ బస్సులకు పై కప్పుమాత్రమే వుండేది. పక్కన ఏమాత్రం ఆచ్ఛాదన లేకపోవడంతో వర్షం వస్తే అంతే సంగతులు. ప్రయాణీకులు పూర్తిగా తడిసిపోయేవాళ్ళు. కృష్ణా నది మీద రోడ్డు వంతెన లేని కారణంగా బెజవాడ నుంచి గుంటూరుకూ, తెనాలికీ బస్సు సర్వీసు వుండేది కాదు.

అధికారుల పెత్తనం జోరుగా వుండేది. పోలీసు అధికారి కానీ రెవెన్యూ అధికారి కానీ బస్సు ఎక్కాల్సి వస్తే బస్సును ఏకంగా ఆయన ఇంటి దాకా తీసుకువెళ్ళేవాళ్ళు.

"మా ఇల్లు గవర్నర్ పేటలో వుండేది. ఇంటి నుంచి కొత్తపేటలోని హిందూ హైస్కూలు వరకూ నడిచే వెళ్ళే వాళ్ళం. తరువాత మేము చేరిన ఎస్ ఆర్ ఆర్ అండ్ సీ వీ ఆర్ కాలేజీ మాచవరంలో వుండేది. అప్పుడు కూడా మాది నటరాజా సర్వీసే. స్కూల్లో టీచర్లు, కాలేజీలో లెక్చరర్లు అంతా కాలినడకనే వచ్చేవాళ్ళు. దుర్గాగ్రహారంలో వుండే విశ్వనాథ సత్యనారాయణ గారు, చతుర్వేదుల నరసింహం గారు కాలేజీకి నడిచే వచ్చేవాళ్ళు. మాకు వాళు ్ల లెక్చరర్లు. దోవలో ఇంగ్లీష్ సాహిత్యం గురించి చర్చించుకునే వారు. కొత్తగా విడుదలయ్యే ఇంగ్లీష్ సినిమా మొదటి ఆట చూడడం కోసం ప్లాన్లు వేసుకునేవాళ్ళు. కాలేజీ ప్రిన్సిపాల్ పుట్టపర్తి శ్రీనివాసాచారి గారు మాత్రం జట్కా బండిలో వచ్చేవారు. కొందరు లెక్చరర్లు సైకిళ్ళపై చేరుకునే వారు.

''బెజవాడ గురించి చెప్పుకునే ముందు ముందుగా ప్రస్తావించుకోవాల్సింది బెజవాడ రైల్వే స్టేషన్ గురించి. ఎందుకంటే అనేక విషయాల్లో దీనికదే సాటి. దక్షిణ భారతానికి ముఖద్వారం లాటి బెజవాడ రైల్వే స్టేషన్‌లో కాలి వంతెన మీద నిలబడి అప్పుడే స్టేషనులోకి ప్రవేశించే గ్రాండ్ ట్రంక్ ఎక్స్ ప్రెస్ రైలును చూడడం అదో అనుభూతి.

"జీటీ ఎక్స్ ప్రెస్ ఇంజను ఆవిర్లు చిమ్ముతూ, బిగ్గరగా కూతపెడుతూ ప్లాటుఫారం మీదకు వేగంగా వస్తుంటే ఆ దృశ్యాన్ని కళ్ళారా చూడడానికి వందలమంది స్టేషను ఫుట్ బ్రిడ్జ్ మీద గుమికూడేవారని చెబితే ఈనాటి వారు నమ్మడం కష్టమే. గ్రాండ్ ట్రంక్ ఎక్స్ ప్రెస్ పేరుకు తగ్గట్టే దాని కూత కూడా ప్రత్యేకంగా వుండేది. దూరం నుంచి కూడా కూత విని ఆ రైలును గుర్తుపట్టేవారు.

"ఇక స్టేషను విషయానికి వస్తే అది యెంత పెద్దదంటే బెర్లిన్ గోడ మాదిరిగా బెజవాడ పట్టణాన్ని తూర్పు, పడమర దిక్కులుగా విభజిస్తూ వుంటుంది. రెండు పక్కలా రెండు విభిన్న సంస్కృతులు పరిఢవిల్లుతుండేవి. 1941 లో కాబోలు గానన్ దంకర్లీ అండ్ కంపెనీ, రైలు పట్టాల కిందుగా అండర్ పాస్ వంతెన నిర్మించేంతవరకు బెజవాడ రెండు భాగాలుగా వుండేది. ఇక ఆ స్టేషనులో రద్దీ గురించి చెప్పాల్సిన పని లేదు. ఆ రోజుల్లోనే పది నిమిషాలకు ఒక రైలు రావడమో, పోవడమో జరిగేది. రైలు గేటు వేసినప్పుడల్లా అటునుంచి ఇటు రాకపోకలు సాగించేందుకు జనం నానా ఇబ్బందులు పడేవాళ్ళు. అండర్ పాస్ అందుబాటులోకి రావడంతో ఈ చిక్కులు తొలగిపోయాయి.

''ఆ రోజుల్లో నిజాం పాలనలో వున్న హైదరాబాదు స్టేట్ నుంచి రైళ్ళు బెజవాడ వచ్చేవి. నిజాం రైళ్ళను గురించి జనం గొప్పగా చెప్పుకునే వారు. సమయపాలనకు అవి పెట్టింది పేరు. అలాగే శుభ్రత. మూడో తరగతి బోగీల్లో కూడా పంకాలు, స్టెయిన్ లెస్ స్టీల్ టాయిలెట్లు వుండేవి.

"బెజవాడ రైల్వే స్టేషన్ చూస్తే ఏకత్వంలో భిన్నత్వం అంటే ఏమిటో బోధ పడుతుంది. దేశం నలుమూలలకు చెందిన విభిన్న భాషలవాళ్ళు బెజవాడ ప్లాటుఫారంపై కానవస్తారు. కొత్తవాళ్ళకు కృష్ణా పుష్కరం మాదిరిగా గుంపులు గుంపులుగా వున్న ఆ జనసందోహం కనబడేది.

"దుర్గ గుడిలో ఈ రోజుల్లో కనబడుతున్న భక్తుల రద్దీ అప్పట్లో లేదు. నలభయ్యవ దశకంలో ఎప్పుడు చూసినా, ఒక్క నవరాత్రులను మినహాయిస్తే, గుళ్ళో పది పన్నెండు మంది కంటే ఎక్కువ కానవచ్చేవారు కారు. బెజవాడకు లాండ్ మార్క్ లాటి దుర్గ గుడి వల్లే విజయవాడ అనే పేరు వచ్చిందని చెబుతారు. కాళి మాత రాక్షసుల మీద సాగించిన పోరులో విజయం సాధించిన కారణంగా ఆ విజయానికి సంకేతంగా విజయవాడ అన్న పేరు వచ్చిందని స్థల పురాణం చెబుతుంది. అర్జునుడు పాశుపతాస్త్రం కోసం తపస్సు చేసింది దుర్గ గుడి కొలువైవున్న ఇంద్రకీలాద్రి అనే పర్వతంపైనే అనే మరో ఐతిహాసం వుంది. బంగాళాఖాతంలో సంగమించడానికి ఉరుకులు పరుగులు పెడుతూ కృష్ణమ్మ ఈ కొండ పక్కగా బిరా బిరా పారుతూ వుంటుంది.


"వేసవి కాలంలో బందరు కాలువ, రైవస్ కాలువ, ఏలూరు కాలువల లాకులు కట్టేసేవారు. నీళ్ళు లేకపోవడంతో ఆ కాలువలన్నీ ఇసుక మేటలుగా కానవచ్చేవి. మళ్ళీ సీజనులో కాలువలకు నీళ్ళు వొదిలేటప్పుడు చూడాలి, వందలాదిమంది ఆ కాలువల వంతెనల మీద చేరేవారు. సుళ్ళు తిరుగుతూ కృష్ణ నీళ్ళు కాలువల్లోకి ఒక్కమారుగా నురుగులు కక్కుతూ జారిపోయే దృశ్యం చూస్తూ పరవశించి పోయేవారు. ఇలాటివి మరపురాని దృశ్యాలయితే, మరచిపోవాలనుకునేవి మరికొన్ని లేకపోలేదు. ఆ రోజుల్లో చాలామంది కాలవ గట్లనే కాలకృత్యాలకు వాడేవారు. పరిస్తితి ఇప్పుడెలావుందో తెలవదు.

"గవర్నర్ పేటలో వున్నప్పుడు ఇంద్రకీలాద్రి ఎక్కే ప్రయత్నం చేయలేదు కాని, ఏడెనిమిదేళ్ళ వయస్సులో వర్జిన్ మేరీ హిల్ అనే కొండ ఎక్కుతూ వుండేవాళ్ళం. అలా ఎక్కేటప్పుడు కాలు జారితే ఇంతే సంగతులు. పడిపోకుండా పట్టుకోవడానికి చిన్న చిన్న పొదలు తప్ప వేరే ఏ ఆధారం వుండేది కాదు.

"ఒక జీవ నది, మూడు కాలువలు, అనేక కొండలు ఇవన్నీ బెజవాడకు సహజ సిద్ధంగా వున్న అలంకారాలు. సక్రమంగా అభివృద్ధి చేసివుంటే, జార్జియాలోని అందమయిన తిబ్లిసీ నగరానికి ఏమాత్రం తీసిపోయేది కాదన్నది వాస్తవం."

శుభాభినందనలు

# ప్రముఖ జర్నలిస్టు మార్క్ టుల్లీ కన్నుమూత



ప్రముఖ జర్నలిస్టు, రచయిత మార్క్ టుల్లీ (90) కన్నుమూశారు. 22 ఏళ్ల పాటు ఆయన బీబీసీ ఢిల్లీ బ్యూరో చీఫ్‌గా పనిచేశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న టుల్లీ ఢిల్లీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. మరో సీనియర్ జర్నలిస్టు మార్క్‌కి సన్నిహిత మిత్రుడైన సతీష్ జాకబ్ ఈ విషయాన్ని ధృవీకరించారు. 1935 అక్టోబర్ 24 న పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో మార్క్ టుల్లీ జన్మించారు. డార్జిలింగ్‌లో పాఠశాల విద్యను చదివిన ఆయన ఉన్నత చదువు కోసం ఇంగ్లాండు వెళ్లారు. 1964లో బీబీసీ కరస్పాండెంట్‌గా ఢిల్లీకి చేరుకున్నారు. దేశంలో జరిగిన పలు చారిత్రక ఘటనలను ఆయన బిబిసి ద్వారా ప్రజలకు అందించారు. బిబిసి రేడియో 4 కార్యక్రమం 'సమ్‌థింగ్ అండర్‌స్టుడ్' కు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. భారత్ పై రూపొందించిన అనేక డాక్యుమెంటరీలలో పాలుపంచుకున్నారు. ఈ సేవలకు గుర్తింపుగా 2002లో నైట్ హుడ్ లభించింది. 1992లో పద్మశ్రీ, 2005లో పద్మభూషణ్ అందుకున్నారు. 'నో ఫుల్ స్టాప్స్ ఇన్ ఇండియా' 'ఇండియా ఇన్ స్లో మోషన్' 'ది హార్ట్ ఆఫ్ ఇండియా' వంటి అనేక పుస్తకాలు రాశారు. టుల్లీ మరణం పై ప్రధాని మోడీ సంతాపం వ్యక్తం చేశారు. మార్క్ టుల్లీ మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) అధ్యక్షులు ఎస్.కె.పాండే, సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్యలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టు రహీం కన్నుమూత



వివిధ ఉర్దూ దినపత్రికలకు పనిచేసిన సీనియర్ జర్నలిస్టు రహీం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన గత కొద్దికాలంగా అస్వస్థులుగా ఉన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు అందరితో కలిసిపోయి అనునిత్యం చెణుకులు విసిరే రహీం క్రీడా జర్నలిజంలో మంచి నైపుణ్యం ఉన్నవాడు. తోటి జర్నలిస్టులు, అధికారులు, పెద్ద పెద్ద నాయకులతో కూడా అదేరీతిలో హాస్యస్ఫోకరంగా మాట్లాడి వారి మనసులు దోచుకునే గొప్ప మనిషి. వయోభేదం లేకుండా చిన్న పెద్ద కార్యక్రమాలన్నింటిలో తనవంతు పాత్ర నిర్వర్తించేవాడు. ఉర్దూ షాయిరీలతో తోటివారిని అలరించడంలో ఘనాపాటీ. మహావీర్ ఆసుపత్రి సమీపంలోని కాలనీలో ఆయన నివసించేవారు. యూనియన్ కార్యక్రమాల్లో, ప్రెస్‌క్లబ్ కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొనేవారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రతిపక్షం సంపాదకుడు ఫజల్ మృతి

పాత్రికేయ మిత్రుడు , రచయిత, ఉపాధ్యాయుడు, ప్రతిపక్షం దినపత్రిక సంపాదకుడు మహమ్మద్ ఫజుల్ రహమాన్ (66) ఇక లేరు. హైదరాబాదులో నిమ్స్‌లో క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతూ కన్నుమూశారు. మహమ్మద్ ఫజల్ రహ్మాన్ ఇప్పటి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందినవారు. 1960లో ఆయన అంతకపేటలో జన్మించారు. 1980 ప్రాంతంలో ఆంధ్రప్రభకు



హుస్నాబాద్ విలేకరిగా జర్నలిస్టు జీవితం ప్రారంభించారు. అటు తరువాత హైదరాబాదులో ఆంధ్ర జ్యోతి, దిశ, ముద్ర పత్రికలలో పనిచేశారు. రెండేళ్ల క్రితం సొంతంగా ప్రతిపక్షం దినపత్రిక ప్రారంభించారు. ఫజల్ రెహమాన్‌కు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ శాఖ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



**వి.శ్రీనివాసరావు**
రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు



**కె.మునిరాజు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
తిరుపతి జిల్లా



**ఆర్. రామాంజనేయులు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
అనంతపురం జిల్లా



**బి. ఈశ్వర్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
అనకాపల్లి జిల్లా



**వి.నవీన్‌రాజ్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కాకినాడ జిల్లా



**ఇ. ఈశ్వరరావు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
విశాఖపట్నం జిల్లా



**బి.జగదీశ్వరన్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
చిత్తూరు జిల్లా



**పి.డి.చక్రవర్తి**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
ఎఎస్ఆర్ జిల్లా



**బి.శ్రీనివాసరావు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
విజయనగరం జిల్లా



**ఎస్‌వి.ఎస్‌హెచ్‌హెచ్.ప్రసాద్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కోనసీమ జిల్లా




**చంద్రమోహనరాజు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కడప జిల్లా



**టి.జి.ప్రసాద్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కర్నూలు జిల్లా




**బి.సువర్ణరాజు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
గుంటూరు జిల్లా



**డి.బాబు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
పల్నాడు జిల్లా



**అలీమ్ అబ్దుల్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
ఎన్‌టిఆర్ జిల్లా



**ఎం.శ్రీధర్‌రెడ్డి**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
నెల్లూరు జిల్లా



**పి.కళ్యాణ్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
ఏలూరు జిల్లా



**పి.చిరంజీవిరెడ్డి**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
తూర్పుగోదావరి జిల్లా



**కె.రాజేష్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
బాపట్ల జిల్లా



**ఎల్.శివరామకృష్ణ**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
సత్యసాయి జిల్లా



**టి.ప్రసాద్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
పశ్చిమగోదావరి జిల్లా



**ఎం.పద్మలోచన**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
శ్రీకాకుళం జిల్లా



**ఎస్.ఆర్.కె.రాజు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
అన్నమయ్య జిల్లా



**ఎస్.సునీల్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
కృష్ణా జిల్లా



**ఎ.సోమశేఖర్**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
మన్యం జిల్లా



**కె.శివయ్య**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
నంద్యాల జిల్లా



**సిహెచ్.సుధాకరరావు**
జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు
ప్రకాశం జిల్లా

**విశాఖపట్నంలో 2026 సభ్యత్వ నమోదు, పునరుద్ధరణ కార్యక్రమం జనవరి 28 నుంచి వారం రోజుల పాటు నిర్వహించిన ఫెడరేషన్ నాయకులు**





విశాఖపట్నం



కాకినాడ



సత్యసాయి




ఏలూరు



ఎన్టీఆర్



పశ్చిమగోదావరి



డా. అంబేద్కర్ కోనసీమ

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీల ఏర్పాటు అనంతరం వివిధ జిల్లాలో కలెక్టర్లను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఫెడరేషన్ ప్రతినిధులు